# ఎస్సీ కాలనీల్లో వినోద్ రావు

## కుమారుడు వినయ్ రావు ప్రచారం

ఖమ్మం మే 01 (వుదయం ప్రతినిధి)ఖమ్మం పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గారి చిన్న కుమారుడు తాండ్ర వినయ్ రావు మంగళవారం నాడు వైరా రూరల్ మండలంలో ఎస్సీ కాలనీలో తండ్రి విజయం కోసం పర్యటించారు. బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో యువకుల బృందం వినయ్ రావు నేతృత్వంలో పాలడుగు, మల్లాపురం, గొల్లపూడి గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. పదేళ్ల కాలంలో మోడీ జీ దేశ సర్వతోముఖాభివృద్ధికి చేసిన పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ పార్టీ కరపత్రాలు పంచారు. డోర్ స్టిక్కర్స్ అంటించి ఓట్లు అర్థించారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం ఆర్ పీ ఎస్) కార్యకర్తలు కూడా వారి వెంట ఉన్నారు.



ఢిల్లీ లో డ్రోన్ కంపెనీ కి నేతృత్వం వహిస్తున్న రాష్ట్ర స్థాయి అథ్లెట్ అయిన వినయ్ రావు గత నెల రోజులుగా ప్రచార పర్వంలో పాల్గొంటున్నారు.

"గ్రామాల్లో ప్రజల స్పందన చాలా బాగుంది. ఓటర్లు మమ్మల్ని సాదరంగా ఆహ్వానిస్తున్నారు. వినోద్ రావు గారి సేవా కార్యక్రమాలు ప్రజల మన్ననలను అదనుకుంటున్నాయి. ఖమ్మం కు దొరికిన ఒక విలక్షణ నేతగా ఆయన్ను భావిస్తున్నారు. ప్రజాదరణ ను చూస్తే అయన విజయం ఖాయం అని స్పష్టమయింది," అని వినయ్ రావు అన్నారు. కాంగ్రెస్ లో కుమ్ములాటలు ప్రజలు చూస్తున్నారనన్నారు. ఆయన బృందంలో మోర్చా, బీజేపీ నాయకులు కోటమర్తి సుదర్శన్, బండ్ల రీగన్, కందుల శ్రీకృష్ణ, మోదుగు సిలవ రాజు, నెల్లూరి కోటేశ్వర రావు, తగరం శ్రీనివాస్, పోచురి గోపాలకృష్ణ, దోసపాటి కళ్యాణ్, ఏపూరి శ్రీనివాస రావు, ఎం ఆర్ పీ ఎస్ కు చెందిన మోదుగు ఏసు, అర్జున్, కోటి తదితరులున్నారు.

# మణిపూర్ నుండి మహారాష్ట్ర వరకు అభివృద్ధి వేగంగా జరిగింది.

ఖమ్మం మే 01 (వుదయం ప్రతినిధి):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజక వర్గం అన్నపురెడ్డి మండలంలో ప్రచారం కంటే ముందుగా శివుడి దర్శనం చేసుకున్నారు.

మహిళలు అంతా కలిసి పూలతో ఘన స్వాగతం పలికారు.అశేష జనవాహినితో మొదలై సాగుతూ అంబేద్కర్ విగ్రహానికి పూలమల వేసి నివాళులు అర్పించారు..అనంతరం మాట్లాడుతూ మణిపూర్ నుండి మహారాష్ట్ర వరకు అభివృద్ధి జరుగుతుంది.కానీ ఖమ్మం యదారాజ తదాప్రజా అన్నట్లు వుంది. ఇచ్చేవాడు అక్కడున్నాడు ఇక్కడ తెచ్చేవాడు కావాలి కాబట్టి మీ బిడ్డ అయిన నన్ను మీరు డిల్లీ పంపండి అక్కడ ఇచ్చింది ఇచ్చినట్టు గత పది సంవత్సరాలలో జరగని అభివృద్ధి ఇక్కడ జరిగేలా చూస్తాను అన్నారు.అంటే మనకి మంచి రోజులు వచ్చినాయి మీరు ధర్మం గురించి పోరాడాలి, న్యాయం గురించి పోరాడాలి అన్నారు. ఎమ్మార్పీఎస్ సోదరులు సైతం మనకి అండగా నిలబడ్డారు ఈసారి ఎవరు చూసినా నరేంద్ర మోడీ మరో సారి ప్రధాని అవ్వడం ఖాయం ఈ



కార్యక్రమంలో మండల అధ్యక్షులు దేవి బాల కిరణ్ శర్మ జనరల్ సెక్రటరీ నాగల్ల నరసింహారావు వడ్లనపు సాయి కుమార్ జుబ్బురు రమేష్ జాతంగి కృష్ణ బీజేవైఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై పార్లమెంట్ ను స్తంభింప జేశా..

**ఈ గడ్డ వాసనలో పెరిగిన వాడిని**
**ఇక్కడే చదువుకున్నా**
**ఈ ప్రాంత ప్రజలతో విడదీయలేని అనుబంధం ఉంది**
**కొత్తగూడెం అభివృద్ధి లో తన ముద్ర పుష్కలం**
**కొవ్వూరు రైల్వే లైన్ కోసం**
**120 లేఖలు రాశా౦ పార్లమెంట్ ను స్తంభింప జేశా**
**జిల్లా గొంతుకనై పార్లమెంట్ లో గళమెత్తా**
**మీ వాడిని ఆశీర్వదించండి**



– కార్మిక, శ్రామిక వర్గానికి నామ నాగేశ్వరరావు మేడే శుభాకాంక్షలు

కొత్తగూడెం ప్రకాశం, ప్రగతి మైదానం , సెంట్రల్ పార్క్ లో వాకర్స్ ను కలిసి ఎన్నికల ప్రచారం నిర్మాహించిన బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఖమ్మం మే 01 (వుదయం ప్రతినిధి):బిఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరావు బుధవారం ఉదయం కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్, ప్రగతి మైదానం, సెంట్రల్ పార్క్ లో మేడే సందర్భంగా కార్మిక, శ్రామిక వర్గానికి మేడే దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, వాకర్స్ ను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించి, ఓట్లు అభ్యర్దించారు. ఈ సందర్భంగా గ్రౌండ్ లో వాకింగ్ కోసం వచ్చిన ప్రతి ఒక్కరిని వ్యక్తి గతంగా కలిసి తన కారు గుర్తు పై ఓటు వేసిఅత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.తాను రాజకీయాల్లోకి రాకముందు పాల్వంచ కేటీపీఎస్ లో పనిచేసిన రోజులను, ఆనాడు కార్మికుల తో , తోటి ఉద్యోగులతో కలిసి మెలిసి ఉన్న పరిస్థితులను అవగతం చేసుకుని, గతస్మృతులను వారితో పంచుకున్నారు .ఖమ్మం జిల్లా ప్రజలు రెండుసార్లు తనను ఆశీర్వదించి మంచి మెజార్టీ తో గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే పార్లమెంట్ సాక్షిగా ఖమ్మం జిల్లా గొంతుకను వినిపించానని ,తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు, జిల్లా జిల్లా సమస్యలపై పార్లమెంట్లో ప్రస్తావించి సాధించానని చెప్పారు రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు, పెండింగ్ విభజన సమస్యలపై గళమెత్తా నని చెప్పారు .పార్లమెంటులో రాష్ట్రం నుంచి ఉన్న బిజెపి , కాంగ్రెస్ సభ్యులు ఏనాడు రాష్ట్ర ప్రయోజనాల గురించి మాట్లాడలేదని చెప్పారు .కనీసం తాను సాగిస్తున్న పోరాటానికి కూడా సహకరించ లేదనితెలిపారు .ఎంపీలందరూ లో తాను అత్యధిక రోజులు పార్లమెంటు హాజరై అందరికంటే ఎక్కువ సంఖ్యలో ప్రశ్నలు అడిగి ఉత్తమ పార్లమెంటేరియన్ గా పుట్టిన జిల్లా ఖ్యాతిని దేశం నలుమూలల వ్యాపింప జేశానని తెలిపారు .తాను పార్లమెంట్ లో ఉన్న ఎప్పుడు ఖమ్మం జిల్లా ప్రజల గురించే ఆలోచిస్తానని చెప్పారు .ఈ జిల్లా వాడినైన తనకు పాల్వంచ, కొత్తగూడెం తో ఎంతో అవినాభావ సంబంధం ఉందని, ఈ ప్రాంతంలోనే తాను చదువుకున్నానని చెప్పారు.

పాల్వంచలో టెన్త్ వరకు, కొత్తగూడెంలో ఇంటర్ చదివానని , ఇక్కడి ప్రజలతో తనకు అనుబంధం ఉందని చెప్పారు .తెలంగాణ ప్రయోజనాలు కాపాడగలిగే సత్తా ఒక్క బి ఆర్ ఎస్ ఎంపీలకు మాత్రమే ఉందని చెప్పారు .తెలంగాణ ప్రయోజనాలు నెరవేరాలి అన్న ఈ ప్రాంత సమస్యలు పరిష్కరిస్కారం కావాలన్నా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించి కెసిఆర్ కు సంపూర్ణ మద్దతుగా నిలవాలని నామా నాగేశ్వరరావు కోరారు భద్రాచలం – కొవ్వూరు రైల్వే లైన్ కోసం పార్లమెంట్ సాక్షిగా ఎంతో పోరాటం చేశానని ,కేంద్ర ప్రభుత్వానికి ఈ విషయమై 120 లేఖలు రాసి కేంద్ర మంత్రులను కలిశానని, ధర్నాలు చేసి పార్లమెంట్ సాక్షిగా కేంద్రాన్ని నిలదీశానని గుర్తు చేశారు .అలాగే ఈ ప్రాంత అభివృద్ధి విషయంలో తన ముద్ర ఉందని చెప్పారు .జాతీయ రహదారి నిర్మాణం లోనూ ,నూతన కలెక్టరేట్ నిర్మాణం లోనూ ,సింగరేణి సమస్యల పరిష్కారంలో పెద్ద ఎత్తున పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీయడం జరిగిందని చెప్పారు. సింగరేణి సంస్థను కేంద్ర కబంధహస్తాల నుంచి కాపాడటం కోసం పార్ల మెంటును స్తంభింపజేసి పార్లమెంట్ లోని గాంధీ విగ్రహం వద్ద ధర్నా లు కూడా చేయడం జరిగిందని తెలిపారు. సింగరేణి సంస్థ ను ప్రైవేటు పరం కాకుండా కాపాడుకొని కార్మిక వర్గానికి న్యాయం చేయడం జరిగిందని తెలిపారు .కొత్తగూడెంలో మెడికల్ కాలేజీ విషయంలోనూ తన ముద్ర ఉందని నామా గుర్తు చేశారు .కొత్త జిల్లా అయిన కొత్తగూడెంలో నవోదయ విద్యాలయం కోసం అలుపెరగని పోరాటం చేశానని నామ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాపు సీతామహా లక్ష్మీ, వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, పార్టీ రాష్ట్ర నాయకులు మోరే భాస్కర్, పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు కొట్టు వెంకటేశ్వరరావు,విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు సంకు బాపన ప్రేమ్ దీప్, పాల్వంచ పట్టణ నాయకులు రమణమూర్తి నాయుడు, రేగడి మధు, జవహర్, సింధు తపస్వీ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు తమ్ముళ్ళూ కలిసి రండి..

**– టీడీపీ కార్యాలయానికి వెళ్లి కోరిన మంత్రి పొంగులేటి**



ఖమ్మం మే 01 (వుదయం ప్రతినిధి):ఈ లోక్ సభ ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం బలపర్చిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘు రాం రెడ్డి కి మద్దతు ఇచ్చి..అందరి సహకారం తో భారీ విజయాన్ని అందిద్దాం అని కోరారు. అభ్యర్థి రఘు రాం రెడ్డితో కలిసి బుధవారం నగరంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయానికి వెళ్లారు. అక్కడి బాధ్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, కేతోనేని హరీష్, ఇతర ముఖ్య నాయకులతో మాట్లాడారు. బీఆర్ ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. తెలుగు తమ్ముళ్లు నేరుగా వచ్చి కలవొచ్చని భరోసా ఇచ్చారు. రఘురాం రెడ్డి కి అంతా మద్దతుగా నిలవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, విద్యా, మౌలిక వసతుల కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, నాయకులు ఎండీ. ముస్తఫా, కొప్పుల చంద్ర శేఖర్ రావు, బాణోత్ ఉత్తేజ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నాంటిన ప్రపంచ కార్మికుల దినోత్సవం సంబరాలు

సత్తుపల్లి మే 01 (వుదయం ప్రతినిధి)::ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి పోరాడితే పోయేది లేదు బానిస సంకెళ్లు తప్ప అని కారల్ మార్క్స్ మహనీయుని బోధనలతో ప్రపంచమంతా ఘనంగా జరుపుకొని 'మేడే' ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని సత్తుపల్లి నియోజకవర్గం తల్లాడ మండలంలో ఘనంగా నిర్వహించారు. 138వ మే డే సందర్భంగా తల్లాడ మండల కేంద్రంలో హమాలీ సంఘం ఆధ్వర్యంలో ఐ ఎఫ్ టి యు సీనియర్ నాయకులు వేల్పుల సత్యం ఐ ఎఫ్ టి యు అరుణ పతాకాన్ని ఎగరవేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు డి శ్రీనివాసరావు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కొండే వెంకటేశ్వర్లు ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఎస్కే లాల్ మియా ఐ ఎఫ్ టి యు తల్లాడ బ్రాంచ్ కమిటీ సభ్యులు నాగన్న రమణ నరేష్ రాఘవ తదితరులు పాల్గొన్నారు




# గాంధీచౌక్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో ఘనంగా ప్రపంచ దినోత్సవ వేడుకలు

ఖమ్మం మే 01 (వుదయం ప్రతినిధి):: కార్మిక దినోత్సవం సందర్భంగా గాంధీ చౌక్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో జెండా ఎగురవేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,చేనేత,టెక్స్ టైల్ సహకార శాఖా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు కార్మికులకి మే డే శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల కష్టార్జితం తోనే దేశ ప్రగతి ఆధారపడి ఉందని,కార్మికుల సంక్షేమం కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉంది,కార్మిక సంఘాలు ఐ.ఎన్.టీ.యు.సీ, ఏ.ఐ.టీ.యు.సీ,సీ.ఐ.టీ.యు కార్మిక సోదరులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు ,ఎర్నీ రామారావు ,నాగాండ్ల దీపక్ చౌదరి,నరేష్,ఆటో యూనియన్ నాయకులు విప్లవ్ కుమార్ పటేల్, తదితర కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.



# వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎం ఎల్ సి అభ్యర్థిగా ఆధార్ పార్టీ అధ్యక్షులు డా. ఈడా శేషగిరి రావు గౌడ్

ఖమ్మం మే 01 (వుదయం ప్రతినిధి):ఖమ్మం నగరంలో స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖమ్మం- వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్ఎల్సి అభ్యర్థిగా ఆధార్ పార్టీ (చపాతీ రోలర్) అధ్యక్షులు డాఎఎ ఈడా శేషగిరి రావు గౌడ్ పోటీ చేస్తున్నారని తెలిపారు . తను ఖమ్మం జిల్లా పెనుబల్లి తుమ్మలపల్లి గ్రామంలో జన్మించానని అన్నారు . రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబంతో పాటు తండ్రి స్వాతంత్ర్య సమరయోదులుగా , తల్లి సర్పంచ్ గా, జెట్పిటిసి సభ్యురాలిగా పనిచేసారు . ఉన్నత విద్యావంతుడుగా ఎంఎస్సి జెనెటిక్స్ , ఎల్ఎల్ఎం పూర్తి చేసి పార్టీ పిరాయింపుల చట్టం మీద పిహెచ్ డి పట్టా పొందారు . స్వాతంత్ర్య బావాలు కలిగిన శేషగిరి రావు ప్రతినిత్యం సమాజానికి ఉపయోగపడే విధంగా స్వచ్ఛంద సంస్థల ద్వారా ఎంతో మంది పేదలకు సేవ చేయడంతో పాటు నిరుపేద విద్యార్థులకు ఆరి%ఒ%ఝథక సహాయం ప్రకటించేవారు . 1999 లో ఖమ్మం పార్లమెంట్ సభ్యులుగా పోటీ చేసారు . 2022 లో జరిగిన మునుగోడు ఉప ఎన్నికలలో సైతం పోటీ చేసారు . గతంలో ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హై కోర్టు న్యాయవాదుల సంఘం సెక్రెటరీగా గవర్నమెంటు తరపున హైకోర్టు న్యాయవాదిగా పని చేసారు. గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా గోప సంఘంలో రెండు పర్యాయాలు రాష్ట్ర అధ్యక్షులుగా పని చేసారు . రాష్ట్ర గౌడ సంఘాల సమన్వయ సంఘం గౌరవ చైర్మన్ గా గౌడల ఐక్యతే ధ్యేయంగా జాతీయ స్థాయిలో వివిధ రంగాలలో ఉన్న గౌడ ప్రముఖులందరిని ఏకం చేసి గౌడ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు . ప్రస్తుతం సుప్రీం కోర్టు న్యాయవాదిగా పని చేస్తూ బిసి, ఎస్సి, ఎస్టి మైనార్టీ ప్రజల ఐక్యం కోసం జాతీయ స్థాయిలో ఆధార్ పార్టీ స్థాపించి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో 43 స్థానాలలో ఆధార్ పార్టీ తరపున అభ్యర్థులను నిలిపి 63 వేల ఓట్లను సాధించారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకోసం అనేక పోరాటాలు నిర్వహిస్తున్నారు . తెలంగాణలో మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఆధార్ పార్టీ తరపున 17 పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను బరిలో నిలిపారు . రాబోయే పట్టభద్రుల ఎన్నికలలో విద్యావేత్తలను , మేధావులను శాసనమండలికి పంపాలని ఆయన కోరారు . వ్యక్తిగతంగా సౌమ్యుడిగా, నీతి నిజాయితీపరునిగా మంచి పేరు ఉండడంతో ఈడా శేషగిరి రావు గౌడ్ అభ్యర్థిత్వాన్ని పలువురు బలపరుస్తున్నారు . ఈ కార్యక్రమంలో పిల్లి సుదర్శన్గారు , ఖమ్మం ఎంపి అభ్యర్థి కుక్కల నాగయ్య గౌడ్ మరియు, మహబూబాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు శామ్లా నాయక్ , హైద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి జమీల్ మరియు గద్దల అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .




# బిజెపి ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం.

**– కార్మిక హక్కులను హరిస్తున్న మోడీ ఫాసిస్టు పాలనను తిప్పి కొట్టాలని.**
**ఎన్ వి రాకేష్ మాస్ లైన్ సహాయ కార్యదర్శి**
**– కామేపల్లి మండల కేంద్రంలో 138వ మేడే జెండాను ఆవిష్కరణ**

వైరా మే 01 (వుదయం ప్రతినిధి):138 వ మే డే స్ఫూర్తితో కార్మిక సమ్మె ,8 గంటల పని హక్కులను హరిస్తున్న మోడీ ఫాసిస్టు పాలనను తిప్పి కొట్టాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సహాయ కార్యదర్శి ఎన్ వి రాకేష్ పిలుపునిచ్చారు.




స్థానిక కామేపల్లి మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) మండల కమిటీ ఆధ్వర్యంలో 138 మే డే ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా మేడే జెండాను మాస్ లైన్ సహాయ కార్యదర్శి ఎన్ వి రాకేష్ ఆవిష్కరించారు..

ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సంయుక్త మండలం కార్యదర్శి గుమ్మడి సందీప్, సహాయ కార్యదర్శి ఎన్ వి రాకేష్ మాట్లాడుతూ

1886లో అమెరికా దేశంలోని చికాగో నగరంలో కార్మిక వర్గం అధిక పని గంటలు తగ్గింపుకై, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాటం ప్రారంభించింది. ఈ పోరాటం లో పోలీసుల కాల్పుల్లో ఎంతోమంది కార్మికులు చనిపోయారు అమరుల నెత్తుటి సాక్షిగా మే 1న మేడే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం గా నిర్వహించాలని ప్రపంచ కార్మిక వర్గానికి పిలుపునివ్వడం జరిగిందని వారన్నారు. దేశంలో కార్మిక వర్గము పోరాడి సాధించుకున్న 44 కార్మిక సంక్షేమ చట్టాలు 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చివేసి మిగతా 15 చట్టాలను పూర్తిగా రద్దు చేశారని అన్నారు. నాలుగు లేబర్ కోర్సులో కార్మిక సమ్మెపై అనేక ఆంక్షలు విధించారని అన్నారు. ఫిక్తుడు టర్మ్ ఎంప్లాయిమెంట్ వంటి కార్మిక వ్యతిరేక విధానాలను నాలుగు లేబర్ కోడ్లలో పొందుపరిచారని అన్నారు. ఎనిమిది గంటల పని స్థానంలో 12 గంటల పని చేయొచ్చని నిబంధనను తీసుకొచ్చి అడ్డు అదుపు లేకుండా కార్మిక వర్గాన్ని దోచుకోవడానికి అవకాశం కల్పించేటట్లు మోడీ గవర్నమెంట్ చేసింది. సెలవు దినాలు లేవు. వేతనాలు పెరిగిన ధరలకు అనుగుణంగా పెరగడం లేదు. కార్మికులకు న్యాయమైన వేతనాలు అందుక , చాలీచాలని వేతనాలతో బతుకు బండి లాగుతున్నారు. కార్మిక వర్గం చైతన్యవంతంగా మే డే స్ఫూర్తితో హక్కులకై పోరాడాలని పాలకుల కుట్రలను తిప్పి కొట్టాలని మోడీ ప్రభుత్వానికి ఫాసిస్టు పాలనకు చెరమ గీతం పాడాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు చల్లా రాజు, ధరావత్ సక్రు, వడ్డే వెంకటేశ్వర్లు, శ్రీహరి, బజార్ తదితరులు పాల్గొన్నారు..

# 1104 యూనియన్ ఆధ్వర్యంలో మే డే వేడుకలు.



కోరుట్ల మే 01 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి విద్యుత్ శాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో 1104 యూనియన్ కార్మికులు మే డే వేడుకలను నిర్వహించారు కార్మికుల శ్రమదోపిడి గూర్చి చికాగో నగరంలో కార్మికుల సమావేశంలో జరిగిన మారణకాండ గురించి కార్మికులకు వివరించారు ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ మెట్పల్లి డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్ సెక్రటరీ లక్కంపల్లి సురేష్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# పారదర్శకంగా లోక్ సభ ఎన్నికల నిర్వహణకు చర్యలు.

**-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**
**-ఇంటి వద్ద ఓటింగ్ నిర్వహణకు అవసరమైన బృందాలు ఏర్పాటు**
**-ప్రతి ఓటరుకు ఓటర్ స్లిప్పు అందేలా పక్కా చర్యలు**
**-కిటికల్ అర్బన్ పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ క్యాస్టింగ్ సిసి టివి కేమేరాల ఏర్పాటుకు చర్యలు**
**-పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**

జగిత్యాల మే 01 (వుదయం ప్రతినిధి) లోక్ సభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి బ్యాలెట్ పేపర్ ముద్రణ హెూం ఓటింగ్ ఓటర్ స్లిప్పుల పంపిణీ తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అదికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ పార్లమెంట్ స్థానానికి పోటీలో ఉన్న అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన అదనపు బ్యాలెట్ యూనిట్లు ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు ఈవీఎం యంత్రాలపై బ్యాలెట్ పత్రాల కమీషనింగ్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి అవసరమైన మేర పోస్టల్ బ్యాలెట్ పేపర్లు అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా పంపిణీ చేయాలని సూచించారు పారదర్శకంగా హెూం ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేసేందుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని అవసరమైన బృందాలను ఏర్పాటు చేయాలని మే 3 నుంచి మే 6 వరకు మొదటి విడత మే 8న రెండవ దశ హెూం ఓటింగ్ పూర్తి చేయాలని హెూం ఓటింగ్ షెడ్యూల్ సమాచారం ముందస్తుగా సంబంధిత ఓటర్లకు అందించాలని ఇంటి వద్ద ఓటు వేసే సమయంలో ఓటు గోప్యత కాపాడేలా చూడాలని మొత్తం ప్రక్రియ వీడియోగ్రఫీ చేయాలన్నారు ప్రతి పార్లమెంట్ పరిధిలో తుది ఓటర్ జాబితా రూపొందించామని ప్రతి ఓటర్ కు ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని వేసవి కాలంలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఓటర్ లైన్ల వద్ద నీడ కల్పించేలా ఏర్పాట్లు చేయాలన్నారు పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని జిల్లాలో వెబ్ క్యాస్టింగ్ చేస్తున్న పోలింగ్ కేంద్రాల వివరాలు సమర్పించాలని మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలన్నారు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కోరుట్ల జగిత్యాల పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ధర్మపురి నియోజకవర్గం వస్తుందని ఇప్పటికే పోలింగ్ పర్సనల్ రెండవ ర్యాండమైజేషన్ పూర్తి చేశామని తెలిపారు 116 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించామని తెలిపారు ఓటరు ఫెసిలి టేషన్ కేంద్రం డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేస్తామని తెలిపారు ఈవీఎం ర్యాండమైజేషన్ చేశామని తెలిపారు పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు మాడల్ పోలింగ్ కేంద్రాలు దివ్యంగులు యువత కు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు అన్ని పోలింగ్ కేంద్రాల్లో సుమారు 900 సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ఏంసిఎంసి ద్వారా అనుమతులను ఇస్తున్నామని తెలిపారు జిల్లాలో ఇప్పటి వరకు సి విజిల్ నకు 67 దరఖాస్తులు అందగ 62 పరిష్కరించామని మిగతావి డ్రాప్ చేయడం జరిగిందని తెలిపారు అదేవిధంగా సువిధా లో 143 దరఖాస్తులు అందగా 108 కి అనుమతులు ఇవ్వడం జరిగాయని 13 డ్రాప్ కాగా 22 పురోగతిలో ఉన్నాయని తెలిపారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ దివాకర ఆర్డీఓ లు పి మధుసూదన్ ఆనంద్ మోహన్ డిప్యూటీ సీఈఓ రఘువరన్ జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్ తహశీల్దార్ కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు

# భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించండి.

**-ఓటర్ల దగ్గరికి వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్న బిజెపి నేతలు...**



కోరుట్ల మే 01 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కు మద్దతుగా కథలాపూర్ మండలంలోని తాండ్రియాల గంభీర్ పూర్ పోసాంపేట కథలాపూర్ గ్రామాల్లో పర్యటించి ఓటర్ల వద్దకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ వేములవాడ నియోజకవర్గం కోఆర్డినేటర్ వెంకటరమణ బుక్క వేణుగోపాల్ గ్రామంలోని ఓట్ల దగ్గరకు వెళ్లి భారతీయ జనతా పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మూడవసారి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని దేశంలో ఏర్పాటు చేయడానికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు ప్రతాప్ జలంధర్ రెడ్డి మహేష్ జనార్దన్ సంపత్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# సంతలో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే సంజయ్





కోరుట్ల మే 01 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ వేములవాడ రోడ్డులో బుధవారం జరిగిన సంతలో భారత రాష్ట్ర సమితి పార్టీ నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి పార్టీ నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నిరుపేద వధువు వివాహానికి పుస్తె మట్టెలు అందజేత.



మెదక్, ( 2024 మే 01 వుదయం ప్రతినిధి ) : రామాయంపేట మండలం దామరచెరువు గ్రామానికి చెందిన కీ.శే పసుల రత్నం, మణెమ్మ దంపతుల కూతురు శ్యామల వివాహం బుధవారం గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహానికి ఆర్ వెంకటాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు వేంకు గారి రాజిరెడ్డి పుస్తె మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా పెళ్లికూతురు తల్లిదండ్రులు వెంకు గారి రాజిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దామరచెరువు గ్రామ మాజీ సర్పంచ్ శివప్రసాదరావు, కుస్తీ సిద్దరాములు, ఎల్లా గౌడ్, స్వామి, ప్రకాష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్రపటాన్ని బహూకరించిన జువ్వాడి సోదరులు.



కోరుట్ల మే 01 (వుదయం ప్రతినిధి) పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి చిత్రపటాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువాడి కృష్ణారావు లు సభా వేదికపై బహుకరించారు ఈ కార్యక్రమంలో నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్ఐటి మహిపాల్ రెడ్డి కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజాం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ మున్సిపల్ మాజీ చైర్మన్ వేణుగోపాల్ మెట్పల్లి పట్టణ యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు


# మే డే సందర్భంగా హనుమాన్ తాపీ మేస్త్రి సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



మెదక్, ( 2024 మే 01 వుదయం ప్రతినిధి ) : ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా రామాయంపేట పట్టణంలో అనేక కార్మిక సంఘాలు ర్యాలీ నిర్వహించి మే డే జెండాను ఆవిష్కరించారు. ప్రపంచ కార్మికులు ఏకం కావాలి మేడే వర్ధిల్లాలి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. పట్టణంలో హనుమాన్ తాపీ మేస్త్రి సంఘం ఆధ్వర్యంలో వారి జెండా వద్ద మే డే జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షుడు మర్కు దత్తు సగర మాట్లాడుతూ కార్మికులంతా ఏకంగా ఉండి తమ హక్కులను రక్షించుకుంటు ఒకరికొకరు సహకారంగా ఉండాలని కోరారు. కార్మికుల ఐక్యమత్యంతోనే ఏ పనులైన సాధించవచ్చునని ప్రతి ఒక్కరు పట్టుదలతో పనిచేసి నిరూపించుకోవాలని ఆయన కోరారు. మేడేను పురస్కరించుకొని ప్రతి ఒక్కరు ఐక్యమత్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సార్గు సిద్ధ రాములు. కోశాధికారి వెంకటేష్. సెక్రెటరీ దేశాయిపేట రవి. ప్రధాన కార్యదర్శి శ్రీను. దేశాయిపేట రమేష్. మాసుల స్వామి. వీర సాయిలు. మర్కు కిష్టయ్య. తదితరులు పాల్గొన్నారు.

# అమలు కాని హామీలతో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ

**-కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్న ప్రజలు**
**-పెద్దపెల్లి ఎంపీ గా కొప్పుల ఈశ్వర్ కు భారీ మెజారిటీతో గెలిపించాలి**
**-మాజీ ఎఎంసి చైర్మన్ అయ్యోరి రాజేష్**



ధర్మపురి ,మే01(వుదయం విలేకరి): సాధ్యం కానీ హామీలతో మోస పూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని కేసీఆర్ నాయకత్వాన్ని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని పెద్దపెల్లి ఎంపీ ఎన్నికల్లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ భారీ మెజార్టీతో గెలవబోతున్నారని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేష్ దీమా వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని కోస్నూర్ పల్లె, జైన గ్రామంలో ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ కూలీలను కలసి ఎంపీగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి, హామీలను విస్మరించారని, కల్యాణ లక్ష్మి పేరుతో తులం బంగారం ఇస్తామని, రైతు రుణమాఫీ పేరుతో అమలు కానీ హామీలతో ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ఎంపీ ఎన్నికల్లో ధర్మపురి అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిట్టిబాబు, సొల్ల. భీమయ్యా,మండల అధ్యక్షుడు మొగలి. శేఖర్ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మే 2 న సింగిల్ విండో కార్యాలయం ఆవరణలో షాప్ ల లీజు వేలం పాట:

**-అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి**



అలంపూర్ మే 1 (వుదయం ప్రతినిధి)ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సింగిల్ విండో) అయిజ కు సంబంధించిన షాపింగ్ కాంప్లెక్స్ లీజు(కిరాయి) పాటను మే 2 గురువారం ఉదయం 11 గంటలకు సింగిల్ విండో కార్యాలయం ఆవరణలో లీజు వేలం పాటలు ఉంటాయని అయిజ మండల సింగిల్ విండో అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ పాట లో పాల్గొనే వ్యాపారులకు ఇదే మా ఆహ్వానం అని అన్నారు. అయిజ పట్టణంలో నూతనంగా వ్యాపారం మొదలు పెట్టాలనుకునే వారికి కొత్త బస్టాండ్ నుండి చౌరస్తా వరకు ఇటు రాయిచూర్ రోడ్డు వైపు, అటు కర్నూల్ రోడ్డువైపు ఉన్న దుకాణాల కిరాయిలు ఎంత స్థాయిలో ఉన్నాయో చెప్పక్కర్లేదు. పెద్ద వాగు బ్రిడ్జి కి ఇటువైపు అనగా అంబేద్కర్ సర్కిల్, పాత బస్టాండ్ మరియు గద్వాల రోడ్డు వైపు ఇప్పుడే వ్యాపారాలు బాగా అభివృద్ధి చెందుతున్నాయి. ప్రస్తుతం కిరాయికి ఉండే వ్యాపారుల గడువు ముగిసినందున సింగిల్ విండో ముందు గ్రౌండ్ ఫ్లోర్లో ఏడు దుకాణాలు అలాగే పై అంతస్తులో మరో ఏడు మొత్తం 14 దుకాణాల లీజు(కిరాయి) కు సిద్ధం చేశాము. ఆసక్తిగా ఆసక్తిగల వ్యాపారస్తులకు వచ్చే నెల మే 02వ2024 గురువారం ఉదయం 11 గంటలకు సింగిల్ విండో కార్యాలయం ఆవరణలో లీజు వేలం పాటలు ఉంటాయని తెలిపారు. కరపత్రంలో పొందుపరిచిన నియమ నిబంధనల ప్రకారం లీజు వేలం పాటలో పాల్గొని, మీ వ్యాపారాలు అభివృద్ధి చేసుకునే దిశగా, అలాగే పి ఏ సి ఎస్ సొసైటీ అభివృద్ధికి సహకరిస్తారని తెలియజేశారు.

# నూతన సైబర్ సెక్యూరిటీ కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ డా. శబరిష్ ఐ పి ఎస్

**-సైబర్ సెక్యూరిటీ కేసులను త్వరితగతిన చేదించే దిశగా సన్నాహాలు**
**-జిల్లాలో సైబర్ సెక్యూరిటీ మోసాల పట్ల అవగాహన కల్పించే దిశగా కార్యాచరణ**
**- జిల్లా ఎస్ పి డా. శబరిష్ ఐ పి ఎస్**





ములుగు, మే 1, టవు దయం. ప్రతినిధి తెలంగాణ రాష్ట్రంలో సైబర్ క్రైమ్ నియంత్రణలో భాగంగా తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో స్థాపించబడింది... దీని నియంత్రణలో ప్రతి పోలీస్ కమిషనరేట్ కు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ మరియు జిల్లాలో సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఈ రోజు జిల్లా ఎస్ పి గారి చేతుల మీదగా ములుగు డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్, ములుగు నూతన కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగినది. ఈ కోఆర్డినేషన్ సెంటర్ పర్యవేక్షణ అధికారిగా ఒక డిఎస్పి ఒక ఇన్స్పెక్టర్ మరియు ముగ్గురు టెక్నికల్ స్టాఫ్ ఉన్నారు. లిఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ:-లి రోజు రోజుకు పెరిగిపోతున్న సైబర్ క్రైమ్ నేరాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని వీరు జిల్లాలో వచ్చే సైబర్ కంప్లైంట్స్ ను పరిశీలన చేస్తూ ఆన్లైన్ మోసాల పట్ల అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇన్వెస్టిగేషన్ లో సహాయం అందిస్తారని ములుగు జిల్లా లో ఎక్కువగా గ్రామీణ జనాభా ఉన్నందున సైబర్ క్రైమ్ మోసాలకు గురికాకుండా ఎప్పటికప్పుడు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అనుకోని విధంగా ఎవరైనా మోసపోతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు దయల్ చేసి కంప్లైంట్ ఇవ్వవలసిందిగా కోరారు.

అలాగే ములుగు జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ నందు ఒక సైబర్ వారియర్ ని నియమించడం జరిగిందని వారిని సంప్రదిస్తే సహాయాన్ని అందిస్తారని, ఫోన్ ల లో వచ్చే ఎటువంటి లింక్ లను క్లిక్ చేయద్దని అపరిచిత వ్యక్తులకు బ్యాంకు సంబంధిత ఓ టీ పి, పాస్వర్డ్ వంటి సమాచారాన్ని తెలియచేయరాదని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం డి ఎస్ పి సైబర్ క్రైమ్స్ సందీప్ రెడ్డి డిఎస్పి డిసిఆర్బి రాములు డి ఎస్ పి ములుగు రవీందర్ సి ఐ శ్రీధర్ ఇన్స్పెక్టర్ యాసిన్ సి ఐ రంజిత్ కుమార్ సైబర్ క్రైమ్ సిబ్బంది జహురుద్దీన్, శ్రీకాంత్, ఉమామహేశ్వర్ మరియు సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

# మెపా ప్రధాన కార్యదర్శి కౌటం మౌనికా రమేష్ దంపతుల పెళ్లిరోజు ను పురస్కరించుకుని రోగులకు పండ్ల పంపిణీ.



పరకాల మే 1 (వుదయం ప్రతినిధి): భూపాలపల్లి జిల్లా మెపా ప్రధాన కార్యదర్శి కౌటం మౌనిక రమేష్ ముదిరాజ్ దంపతులు వారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి చేతుల మీదుగా పరకాల పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో పేషెంట్లకు పలు రకాల పండ్లను పంపిణీ చేశారు. పేషెంట్లు దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపి కృతజ్ఞతలు తెలిపారు. దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపి శాలువతో ఘన సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో మెపా సభ్యులు తాళ్ళ రవి ముదిరాజ్, డా. ఆశలత, డా. వరుణ్ మాధవ్, హాస్పటల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# 44 డిగ్రీల ఉష్ణోగ్రత తో ఎండలకు జాతీయ రహదారి నిర్మానుష్యం.



ఖానాపురం మే 1 వుదయం ప్రతినిధి. మండల కేంద్రంలోని 44 డిగ్రీల ఉష్ణోగ్రతో ఎండలు కొట్టడంతో జాతీయ రహదారి నిర్మానుషంగా ఉంది. మండల కేంద్రంలోని జాతీయ రహదారి ఎప్పటికి రద్దీగా ఉండే జాతీయ రహదారి బుధవారం ఉష్ణోగ్రత 44 డిగ్రీలు ఉండడంతో జాతీయ రహదారిపై ఉదయం నుంచి సాయంత్రం నిర్మానుషంగా ఉంది.

# మతతత్వ బిజెపి అహంకార బిఆర్ఎస్ లను ఓడించండి.




ఖమ్మం, మే 01 (వుదయం ప్రతినిధి):మతతత్వ బిజెపిని, ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిన బిఆర్ఎస్ లను ఓడించాలని ఓయూ జేఏసీ, టిఎస్ జేఏసీ చైర్మన్ పూసల రమేష్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఓయూ జేఏసీ, టిఎస్ జేఏసీ నేతలతో పాటు టీపీసీసీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మండ్ల రవి మాట్లాడుతూ... దేశంలో నరేంద్ర మోడీ మత రాజకీయాలు, తెలంగాణ రాష్ట్ర పాలనలో నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి ఇస్తానని ధనిక రాష్ట్రాన్ని అప్పులు పాలుచేసి మోసం చేసిన కేసీఆర్ ను ఓడించి, రాహుల్ గాంధీని ప్రధానిని చేసేందుకు ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ.. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ జిల్లా అనేవిధంగా రఘురాంరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేసీఆర్ 10 ఏండ్లలో చేసిన మోసాలను విద్యార్థులు, నిరుద్యోగులు, రైతులు గుర్తించుకొని ఓటెయ్యాలని ఓయూ జేఏసీ, టిఎస్ జేఏసీ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో డాక్టర్ శ్రీను, మధు, లాల్, విజయ్, ఎంఎస్పీ నాయకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజా సేవలోనే ఉంటాం

**రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి**
**నేలకొండపల్లి లో రఘురాం రెడ్డితో కలిసి ప్రచారం**



పాలేరు మే 01 (వుదయం ప్రతినిధి):నిరంతరం ప్రజా సేవ చేస్తామని, అన్నా అంటే అండగా నిలుస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం నేలకొండపల్లి లో ప్రధాన సెంటర్ లో కాంగ్రెస్ లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డి తో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది కాలం లోనే ఆరు గ్యారెంటీ ల్లో ఐదు అమలు చేస్తోన్నదని అన్నారు. త్వరలోనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ వర్తిస్తుందని ప్రకటించారు. పదేళ్లు పాలించి ప్రజా సమస్యలు పట్టించుకోని బీఆర్ఎస్, మత విద్వేషాలు రెచ్చగొట్టే బీజేపీ నీ నమ్మొద్దని కోరారు. రాష్ట్రంలో రెండు రాజకీయ పార్టీలు డ్రామాలడుతూ తెలంగాణ ప్రజలను మభ్యపెడుతున్నాయని విమర్శించారు.

మీ వాడిని..ఆదరించండి..

నేను మీ వాడినని... చేగొమ్మ స్వగ్రామం అని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఎంపీగా జిల్లా ప్రజలకు మంచి సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మిక చట్టాల రక్షణకై పోరాటాలకు సిద్ధం కావాలి

**సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలాలక్ష్మీనారాయణ**



వైరా మే 01 (వుదయం ప్రతినిధి):ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే కార్యక్రమాలు నిర్వహించారు. న్యూడెమోక్రసి నాయకులు కోలా దర్గయ్య జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసి ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడారు.లి కార్మికుల అనేక పోరాటాల ఫలితమే 8 గంటల పనినిదినం అన్నారు. శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మికులు అనేక పోరాటాలను కొనసాగించారన్నారు. కార్మిక చట్టాల సవరణ పేరుతో కార్మికుల శ్రమను దోచి కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి ప్రభుత్వాలు, పాలకులు కుట్రలకు తెగబడ్డారన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మతోన్మాద ఫాసిస్టు అహంకారంతో ప్రజల పైన, కార్మికుల పైన, రైతాంగం పైన, ప్రశ్నించే వారిపైన రాక్షస నిర్భంధం, అణచివేత ప్రయోగిస్తుందన్నారు. కార్మిక చట్టాల సవరణలకు వ్యతిరేకంగా కార్మికులు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ నాయకులు కోలా అప్పారావు, కార్మిక సంఘం నాయకులు దాసరి కృష్ణ, కుమ్మరికుంట్ల రమేష్, జంగం వెంకన్న, మీరా, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రఘురాం రెడ్డికి భారీ మెజారిటీ అందిద్దాం..

**చావా శివరామ కృష్ణ ఆత్మీయ సమావేశంలో మంత్రి పొంగులేటి**



ఖమ్మం మే 01 (వుదయం ప్రతినిధి): ఈ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం పోలీస్ హౌసింగ్ కాలనీలో కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. అధిక సంఖ్యలో హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ..ప్రజా సేవ కోసం ఎంపీ గా పోటీ చేస్తున్నారని, అంతా ఆదరించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ముమ్మరంగా పనిచేయాలని కోరారు. సీపీఎం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు హాజరై.. రఘురాం రెడ్డి కోసం ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, విద్యా, మౌలిక వసతుల చైర్మన్ మువ్వా విజయ్ బాబు, డాక్టర్ ఎంఎఫ్ గోపీనాథ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు మహ్మద్ జావేద్, సీనియర్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి, మద్దినేని స్వర్ణ కుమారి, ఎంపీపీ మంగీ లాల్ తదితరులు పాల్గొన్నారు.

# వైరా, కొణిజర్ల లో కాంగ్రెస్ రోడ్ షో కోలాహలం

## ఐ విశేషంగా తరలొచ్చిన సమీప గ్రామాల పార్టీ శ్రేణులు



వైరా మే 01 (వుదయం ప్రతినిధి):కాంగ్రెస్ ప్రచార పర్వంతో కొణిజర్ల, వైరా మండల కేంద్రాల్లో మంగళవారం రాత్రి సందడి నెలకొంది. కాంగ్రెస్ లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి భారీ విజయాన్ని కాంక్షిస్తూ..వందలాది మందితో కొణిజర్ల నుంచి ప్రదర్శన ఆరంభమైంది. కొణిజర్ల, వైరాల్లోని ప్రధాన సెంటర్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రసంగించారు. మతతత్వ బీజేపీని నమ్మొద్దని, మాయమాటలతో పబ్బం గడిపే బీ ఆర్ ఎస్ లకు ప్రజలు గుణపాఠం నేర్పాలని కోరారు. బీఆర్ఎస్ పూర్తిగా బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు రైతుల కష్టాలు పట్టించుకోకుండా.. విపక్ష%శీ%లో కూర్చున్నాక..కేసీఆర్ కు అన్నదాతలు గుర్తుకు వస్తున్నారు అని చెప్పారు. రఘురాం రెడ్డి అందరికీ..లబ్ధి కలిగేలా చూసుకుంటారని తెలిపారు. ఈ ఎన్నికల్లో ఆయనకు భారీ విజయాన్ని అందించాలని కోరారు. కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వమే ఏర్పడుతుందని, మతతత్వ బీజేపీకి ఓటమి తప్పదని అన్నారు. ఇప్పటికే సర్వేలన్నీ..కాంగ్రెస్ వైపే ఉన్నాయని స్పష్టం చేశారు.

లిఅంబులెన్సులకు దారి చూపించిన మంత్రులు :లి కొణిజర్ల రోడ్ షోలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు ప్రసంగిస్తున్న సమయాల్లో..రెండు అంబులెన్స్ లు ట్రాఫిక్ లో చిక్కుకున్న దృశ్యాలను వారు గమనించారు. వెంటనే.. మైకులో వాటికి దారి ఇవ్వాల్సిందిగా ప్రకటించి శ్రేణులను దగ్గరించి మరీ పంపించి వేశారు.

ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీలు బాలసాని లక్ష్మీ నారాయణ, పోట్ల నాగేశ్వర రావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ల దుర్గా ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, సీనియర్ నాయకులు రాయల నాగేశ్వరరావు, మద్దినేని స్వర్ణ కుమారి, బొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్, సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మికులకు అండగా ఉంటాం.

**మేడే కార్యక్రమాల్లో రఘురాం రెడ్డి**



ఖమ్మం మే 01 (వుదయం ప్రతినిధి):బతుకు దెరువు, కుటుంబ పోషణ కోసం చెమటోడ్చి శ్రమిస్తున్న కార్మికుల%శీ%దరి కీ అండగా ఉంటామని కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘు రాం రెడ్డి అన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం లో సీపీఐ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ, నగరంలోని గాంధీ చౌక్ లో ఐఎన్టీయూసీ జెండాల ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘురా%శీ% రెడ్డి మాట్లాడుతూ..రక్షణ చట్టాలు కచ్చితంగా అమలయ్యేలా, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, సీనియర్ నాయకులు కొత్తా సీతారాములు, మద్దినేని స్వర్ణ కుమారి, ముదిరెడ్డీ నిరంజన్ రెడ్డి, ముస్తఫా, దీపక్ చౌదరి, కొప్పుల చంద్రశేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ కు భారత రత్న ఇవ్వాలి..

**- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి**
**టీడీపీ కార్యాలయానికి వెళ్లి పోస్ట్ కార్డు ఉద్యమానికి మద్దతు**



ఖమ్మం మే 01 (వుదయం ప్రతినిధి):విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, మాజీ ముఖ్య మంత్రి సీనియర్ ఎన్టీఆర్ కు భారత రత్న ఇవ్వాల్సిందే అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డి తో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. భారత రత్న ఇవ్వాలని చేపట్టిన పోస్ట్ కార్డు ఉద్యమానికి మద్దతు తెలిపి ఆయన, రఘు రాం రెడ్డి కలిసి కార్డులపై సంతకాలు చేసి..పోస్టు చేశారు. అనంతరం పార్టీ నేతలు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, కేత్తినేని హరీష్ లతో కలిసి పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. దివంగత ప్రధాని ఇందిరా గాంధీ తర్వాత ఎన్టీఆర్ రాజకీయాల్లో అనేక సంస్కరణలు తెచ్చారని అన్నారు.ఆ ఫలితంగానే.. కొత్త వారు రాజకీయాల్లో రాణించగలుగుతున్నారు అని ప్రశంసించారు. ఎమ్మెల్యే, ఎంపీలు, మంత్రులు గా అనేకమందికి ఎన్టీఆర్ రాజకీయ జీవితం ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, విద్యా, మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణ కుమారి, నాయకులు ఎండీ.ముస్తఫా, కొప్పుల చంద్రశేఖర్ రావు, బాణోతు ఉ త్తేజ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు



మధిర మే 01 (వుదయం ప్రతినిధి):ప్రపంచ కార్మికుల దినోత్సవ సందర్భంగా మధిర పట్టణంలోని పలు ప్రాంతాలలో సిఐటియు ఆధ్వర్యంలో 193 మేడే కార్యక్రమాలను ఘనంగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరుల స్తూపాలకు పూలమాలలు వేసి జెండాలను ఆవిష్కరించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ జాతీయ నాయకునితో సమావేశమైన మాజీ సీఎం కేసీఆర్



ఖమ్మం మే 01 (వుదయం ప్రతినిధి):సిపిఐ జాతీయ నాయకులు పువ్వాడ నాగేశ్వర రావును బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం ఖమ్మంలోని వారి నివాసంకు వెళ్లి పరామర్శించి, ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా పువ్వాడ నాగేశ్వర రావు కేసీఆర్ కి పుష్పగుచ్చం ఇచ్చి సాదరంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం భట్టి

మధిర మే 01 ( వుదయం ప్రతినిధి):ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గ, శాసన సభ్యులు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బుధవారం రాష్ట్రంలోని కార్మికులకు అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రమను నమ్ముకొని ముందుకు సాగుతున్న కార్మికుల జీవితాలలో ఈ మేడే కొత్త వెలుగులు తీసుకురావాలని కోరారు.

# చల్లటి పలకరింపు..



పాలేరు మే 01 (వుదయం ప్రతినిధి):చెల్లెమ్మా..బాగున్నావా. బేరం మంచిగా నడుస్తుందా తల్లీ. పిల్లలు ఏమి చదువుతున్నారు.." అంటూ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులే టి శ్రీనివాస రెడ్డి ఒక నిమ్మకాయ సోడా కొట్టు వద్ద మహిళను ఇలా ఆత్మీయంగా పలకరించారు. బుధవారం నేలకొండపల్లి లో ప్రచారం తర్వాత కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డితో కలిసి ఖమ్మం వస్తూ.. గువ్వలగూడెం రోడ్ వద్ద కాసేపు ఆగారు. ఈ చిరు వ్యాపారి కొట్టు వద్దకు వెళ్లి ఆప్యాయంగా మాట్లాడుతూ..ఒక నిమ్మకాయ షోడా ఇవ్వమ్మా అని తీసుకొని..అభ్యర్థి రఘురాం రెడ్డికి కూడా అందించి..ఎండ తీవ్రత నుంచి కాస్త ఉపశమనం పొందారు.

# భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్న నాయకులు



మధిర మే 01 (వుదయం ప్రతినిధి)బోనకల్ మండలంలోని వివిధ గ్రామాల నుంచి భారీ ఎత్తున వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున జిల్లా బిజెపి పార్టీలో జాయిన్ అయ్యారు. జిల్లా అధ్యక్షుడు గెల్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు సమక్షంలో ఖమ్మం బిజెపి ఎంపీ అభ్యర్థి క్యాంపు కార్యాలయంలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు.

# మే 7తారీఖున ఖమ్మంకు సినీ హీరో విక్టరీ వెంకటేశ రాక.!



ఖమ్మం మే 01 (వుదయం ప్రతినిధి)::ఖమ్మం లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డికి మద్దతుగా సినీహీరో దగ్గుపాటి వెంకటేశ్ ప్రచారం చేయనున్నారు. ఈ మేరకు మే 7న ఖమ్మంకు వెంకటేశ్ రానున్నట్లు తెలుస్తోంది. ఇందుకు గాను రఘురామిరెడ్డి వర్గీయులు షెడ్యూల్ ఖరారు చేస్తున్నారు. దీనిపై కాంగ్రెస్ అధిష్ఠానం అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. తన వియ్యంకుడి గెలుపు కోసం ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని వెంకటేష్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# వాకర్స్ ను ఓట్లు అభ్యర్థించిన నామా



సత్తుపల్లి మే 01 (వుదయం ప్రతినిధి):కొత్తగూడెం పట్టణంలోని ప్రకాశం స్టేడియం నందు బుధవారం ఉదయం ఖమ్మం పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు ప్రచారం నిర్వహించారు. మార్నింగ్ వాక్ లో భాగంగా పలువురు వాకర్స్ ను కలిసి కారు గుర్తుపై ఓటేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. తనను గెలిపిస్తే రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు, చట్టాలపై పార్లమెంట్ లో గళం వినిపిస్తాననన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

**సంక్షేమ అభివృద్ధి రంగాలకే మోడీ ప్రాధాన్యత**
**ప్రపంచ దేశాలు భారత వైపు చూస్తున్నాయి**
**– కేంద్ర ప్రసార శాఖ మంత్రి మురుగన్**



నాగర్ కర్నూల్ మే 01(వుదయం ప్రతినిధి)గత పది సంవత్సరాలుగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి రంగాలకు ప్రాథమిక ఇవ్వడంతో పాటు రాష్ట్రాల అభివృద్ధికి పాటుపడడం వల్ల ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూస్తున్నాయని కేంద్ర ప్రసార శాఖ మంత్రి మురుగన్ అన్నారు జిల్లా కేంద్రంలోని పార్లమెంట్ ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల పాలనలో నరేంద్ర మోడీ అభివృద్ధి రక్షణ రంగాలపై ఉపాధి కల్పనలపై మహిళా శక్తి లాంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ఆదుకోవడం జరిగిందని తెలిపారు ప్రధాని అవాస్ యోజన ఉజ్వల పథకం ద్వారా ఎందరికో ఉపాధి చూపించడం ఆదుకోవడం జరిగింది అని రైతులను ఆదుకోవడంతోపాటు 370 ఆర్టికల్ రద్దు రామ మందిర నిర్మాణం పరిశ్రమలు జాతీయ రహదారుల నిర్మాణం లాంటి అనేక అంశాలపై దృష్టి సారించడం జరిగిందని ఎంపీ రాములు పార్లమెంటులో అనేక అంశాలను ప్రస్తావించడంతోపాటు కేంద్రమంత్రులతో చర్చించి అభివృద్ధికి కృషి చేస్తే అప్పటి రాష్ట్ర ప్రభుత్వం సహకరించకపోవడం వల్ల మూడు కేంద్రీయ విద్యాలయాలు జాతీయ రహదారుల నిర్మాణం సోమశిల సిద్దేశ్వరం బ్రిడ్జ్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు ఆలస్యమైందని ఎంపిగా భరత్ ప్రసాద్ ను గెలిపిస్తే వీటన్నింటినీ సాధించి తీరుతామని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు ఈ సమావేశంలో నాయకులు రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీప్ ఆచారి, ఎలక్షన్ చీఫ్ ఏజెంట్ జక్కా రఘునందన్ రెడ్డి, బూసి రెడ్డి సుధాకర్ రెడ్డి ,అశోక్ రెడ్డి, జెట్టి వెంకటేష్ , నాగేందర్ గౌడ్, మోతి కుమార్, ఎలిమే రాము, తో పాటు మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం... : బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్.



కుత్బుల్లాపూర్, మే 1,(వుదయం ప్రతినిధి ),మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకై ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి 1వ డివిజన్ లో ఇంటింటి ప్రచారంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు జ్యోతి నర్సింహా రెడ్డి, సుజాత, బాలాజీ నాయక్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పార్క్ వాకర్స్, ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, రవీందర్ రెడ్డి, సంద్ర వెంకటేష్, సీనియర్ నాయకురాలు సునీత, ఎన్ఎంసి మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, నాయకులు పూజారి, ప్రవీణ్, డివిజన్ అధ్యక్షులు యాడిగిరి గౌడ్, కాదరయ్య, బైండ్ల నగేష్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు శిల్ప, సంధ్యారాణి, కృష్ణ మంజరి, మహిళ నాయకులు రమణి, కల్పనా, రోజా, రాణి, స్థానిక కాలనీ వాసులు, అసోసియేషన్ సభ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మాగి షుగర్ ఫ్యాక్టరీలో ఘనంగా అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం



నిజాంసాగర్, మే 01(వుదయం ప్రతినిది): అంతర్జాతీయ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని మాగి గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల సంఘం జనరల్ సెక్రెటరీ పండరి కార్మిక జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది కార్మికులు తమ ప్రాణాలను సైతం అర్పించాలని వారి త్యాగాల ఫలితంగా ప్రస్తుతం ప్రతి కార్మికునికి ఎనిమిది గంటలు మాత్రమే పని కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ కార్మికులు శ్రీనివాస్ తుకారాం నరేష్, నగేష్, రాములు, శ్రీను, సుదర్శన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు...



అచ్చంపేట2024 మే01 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా... అచ్చంపేట పట్టణ కేంద్రంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ అమరవీరుల స్తూపం దగ్గర మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షులు మహబూబ్ అలీ, ఉపాధ్యక్షులు వెంకటేష్, గౌరవ అధ్యక్షులు అషూ, జహంగీర్, భురాన్, అజ్జు, అక్బర్, అఖిల్, మీడియా ఇంచార్జ్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో యువకుడి మృతి

నల్లగొండ ,మే 01(వుదయం ప్రతినిధి): నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలంలోని పెర్కకొండారం గ్రామానికి చెందిన మేతరి అనిల్ కుమార్ (32) వడదెబ్బతో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. అతడు కొంతకాలంగా గ్రామంలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను కొనసాగిస్తున్నాడు.
రెండు రోజుల కింద ఎండ తీవ్రతతో పాటు, వంట వేడి తాళలేక తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. నల్గొండ ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తుండగా మృతి చెందినట్లు బంధువులు, గ్రామస్థులు పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సంక్షేమం

**తెలంగాణను అప్పుల పాలు చేసిందే బీఆర్ఎస్ పార్టీ**
**పెద్దపెల్లి ఎంపీ స్థానం కాంగ్రెస్ పార్టీదే: రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**



ఎండపల్లి,మే 01(వుదయం విలేఖరి): అభివృద్ధి సంక్షేమం, కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి అభివృద్ధి చేశామని చెప్పడం బీఆర్ఎస్ పార్టీ కే చెల్లిందని, పెద్దపల్లి పార్లమెంటు స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. బుధవారం ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లి గ్రామంలో మే 03 న నిర్వహించే సీఎం సవాస్థలిని ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలసి పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోటు బడ్జెట్ తో రాష్ట్రాన్ని అప్పగించి గత ప్రభుత్వం అభివృద్ధి చేశామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుండే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తున్నామని మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ పథకాలు, ఉచిత విద్యుత్ పథకాల గురుంచి ఏ గ్రామంలో మహిళలని అడిగిన చెబుతారని, ధర్మపురి నియోజకవర్గ వ్యాప్తంగా ఎంతమంది నిరుపేదలకు ఇల్లు కట్టించారని ప్రశ్నించారు. ధర్మపురి నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇళ్లను నిరుపేదలకు ప్రభుత్వం కేటాయిస్తుందని అన్నారు. రైతుబంధుపై లేనిపోని విమర్శలు చేస్తున్నారని, రైతుల సంక్షేమం కోసం పాటుపడేది కాంగ్రెస్ పార్టీయేనని త్వరలో రైతు రుణమాఫీ చేసి చూపిస్తామని పసికున ప్రభుత్వంపై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని ఘాటుగా విభాగం విమర్శించారు. పెద్దపల్లి పార్లమెంటు స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉన్నత విద్యావంతుడు గడ్డం వంశీ భారీ మెజార్టీతో గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ కటారి చంద్రశేఖర రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, ఎలుక రాజు,చిలుముల లక్ష్మణ్, గాజుల విజయ్ గెల్లు శ్రీనివాస్, పూదరి రమేష్, అందుర్తి గంగారం పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సైదిరెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

మునుగోడ,మే 01(వుదయం ప్రతినిధి): నల్గొండ జిల్లా దేవరకొండ పట్టణంలోని అంజయ్య కాలనీలో బిజెపి శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పదేళ్లలో ప్రధాని మోడీ చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని వివరిస్తూ, నల్గొండ ఎంపీ అభ్యర్థి సైదిరెడ్డి గెలుపు కోసం కమలం పువ్వు గుర్తుకు ఓటేసి, మూడోసారి బిజెపిని అధికారంలోకి తేవాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో చండీశ్వర్, శంకర్, రమేష్, శ్రీను, నాగేంద్ర, రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు

దేవరకొండ, ,మే 01(వుదయం ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరపున తగిన చర్యలు తీసుకుంటున్నట్లు కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ గౌడ్ తెలిపారు. మండల పరిధిలోని పలువురు రౌడీషీటర్లను పోలీస్ స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు ఎన్నికలకు విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఆయన వెంట ఎస్సై రాంమూర్తి సిబ్బంది ఉన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు.





కరీంనగర్ టౌన్ మే 01 (వుదయం) బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిస్తే కరీంనగర్ కు ట్రిబుల్ ఐటీ తేవడానికి కృషి చేస్తారని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ లో పలు డివిజన్లలో వివిధ ప్రాంతాల్లో మేయర్ యాదగిరి సునీల్ రావు ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలతో కలిసి గడప గడపకు తిరిగుతూ మహిళలు, వృద్ధులు, యువతి యువకులను కలిసి బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాల కరపత్రాలను పంచుతూ డోర్ టూ డోర్ ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి పార్టీ అధినేత కేసీఆర్ ప్రజల కోసం చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ పార్టీ తరురున కరీంనగర్ పార్లమెంటు అభ్యర్తిగా బరిలో ఉన్న బోయినపల్లి వినోద్ కుమార్ ను మరో సారి భారీ మెజారిటీతో ఎంపీగా గెలిపించాలని మేయర్ ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ కరీంనగర్ నగరం అభివృద్ధి చెందిందంటే అది కేవలం అధినేత కేసీఆర్, ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చొరవతోనే అన్నారు. నగరానికి స్మార్ట్ సిటీ హెూదా తెచ్చి వందల కోట్ల నిధులతో నగర రూపు రేఖలు మార్చారని తెలిపారు. జాతీయ రహదారుల నిర్మాణం, రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం పెద్దలు వినోద్ కుమార్ చొరవతోనే సాధ్యమైందన్నారు. మరో సారి ఎంపీగా వినోద్ కుమార్ కు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తే పార్లమెంటు చట్ట సభ లో గలం వినిపించి కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధికి కృషి చేస్తారని తెలిపారు. భవిష్యత్తులో కరీంనగర్ నగరానికి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ తో పాటు ట్రిబుల్ ఐటీ మరియు ఇతర పరిశ్రమలు తీసుకురావడానికి వినోద్ కుమార్ కృషి చేస్తారని అన్నారు. ఇప్పటికే రాజీవ రహదారి ఫోర్ లైన్ ను జాతీయ రహదారిగా మార్చాలని వినోద్ కుమార్ తన పోరాటంను ప్రారంబించారని తెలిపారు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే వినోద్ కుమార్ ఎంపీగా గెలవడం చాలా ముఖ్యమని ఓటర్లకు విన్నవించారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేసే ఏకైక నాయకుడు కేవలం బోయినపల్లి వినోద్ కుమార్ మాత్రమే అని అన్నారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను వంచించి గద్దెకెక్కిన ప్రభుత్వం కాంగ్రెస్

- –4నెలల కాల వ్యవధి లో రైతుల వ్యవసాయం చిన్నాభిన్నం
- –రైతు బంధు 7వేల5వందల కోట్లుఎటు పోయినై
- –కాంగ్రెస్ పాలనలో అంతర్గం లోని జిన్నింగ్ మిల్ మూతపడింది
- –ప్రశ్నిస్తే దౌర్జన్యం, అక్రమ కేసులు
- –కేసీఆర్ పాలనలో అన్నివర్గాల ప్రజలకు సమస్యలను పరిష్కరించాం
- –కార్మికుల హక్కులు, సమస్యల కోసం పోరాడినం
- –ప్రజలకు అందుబాటులో ఉంటూసమస్యలు పరిష్కరిస్తాం
- –భారీ మెజారిటీతో గెలిపించండి
- –పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వట్







ధర్మపురి మే 01(వుదయం విలేకరి):ప్రజలను వంచించి గద్దెకెక్కిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని,
4నెలల కాల వ్యవధిలో రైతుల వ్యవసాయం చిన్నాభిన్నం గా మార్చిందని,రైతు బంధు 7వేల5వందల కోట్లుఎటు పోయినై అని,ప్రశ్నిస్తే దౌర్జన్యం చేస్తూ అక్రమ కేసులు బనయించారని,అంతర్గం లోని జిన్నింగ్ మిల్ మూతపడింది కాంగ్రెస్ పాలనలోనే అని,కేసీఆర్ పాలనలో అన్నివర్గాల ప్రజలకు సమస్యలను పరిష్కరించామని,కార్మికుల హక్కులు, సమస్యల కోసం పోరాడినామని,ప్రజలకు అందుబాటులో ఉంటూసమస్యలు పరిష్కరిస్తామని,
భారీ మెజారిటీతో తనను గెలిపించాలని పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కోరారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం, అంతర్గాం గ్రామంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ మాజీ కోరుకంటి చందర్ తో కలిసి పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కారు గుర్తుకే ఓటేయాలి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.కొప్పుల మాట్లాడుతూప్రజలను వంచించి పెద్ద ఎక్కిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి నిజం చెబితే నమ్మరు అని, అబద్ధం చెప్తే నే నమ్ముతారు అని స్వయం గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న సందర్భాలు ఉన్నాయి.కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల సమస్య లను పరిష్కారం చూపించారు. అసలు కాంగ్రెస్ పార్టీ కి ఓటు ఎందుకు వేయాలి..200 యూనిట్ల కరెంటు, ఫ్రీ అని మళ్ళీ రెండో నెలలు కలిపి బిల్లు ఇచ్చినందుకా కరెంటు కోతలు,పొలాలకు నీళ్ళు ఇవ్వక 20 లక్షల ఎకరాలను పంటలను ఎండిపోయినందుకా, నిరుద్యోగులకు మెగా డీఎస్సీ అని నోటిఫికేషన్ ఇవ్వనందుకా, టెట్ దరఖాస్తుకు 200 రూపాయల ఫీజు ను 1000 రూపాయలు పెంచినందుకా.కాంగ్రెస్ పార్టీ వచ్చి 4 నెలలు కాకముందే వ్యవసాయం చిన్న బిన్నం అయింది, పంటలు ఎండిపోయి 200 మంది రైతులు, ఫ్రీ బస్సు తో ఆటో డ్రైవరన్నలు 50 మంది చనిపోయారు అని అంటే ఎక్కడ అని స్వయంగా ముఖ్యమంత్రి అంటున్నాడు.రైతులకు ధైర్యం ఇచ్చే విధంగా ముఖ్యమంత్రి మాట్లాడాలి.. కాని ఒక్క మాట కూడా మాట్లాడంలేదు.రైతు బంధు కు 7500 కోట్ల రూపాయలు ఎటు పోయినై బడా కాంట్రాక్టర్ల కు ముట్టినై,డిసెంబర్ 9 తేదీన రుణమాఫీ చేస్తా అన్నారు.. ఇప్పుడు ఆగస్టు 15 తేదీన రుణమాఫీ చేస్తా అంటున్నారు.ప్రశ్నిస్తే దౌర్జన్యంగా బిఆర్ ఎస్ కేసులు కార్యకర్తలపై కేసులు.. 10 సంవత్సరాల కెసిఆర్ గారి పాలనలో ఎక్కడైన ఇలా జరిగిందా.మళ్లీ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు కి ఓటు వేస్తే 6 గ్యారిటిలు ఒప్పుకున్నట్లే,నేను సాదాసీదా మనిషిని, ప్రజల మధ్యలో ఉన్న నాయకున్ని, పిలిస్తే పలికే నాయకున్ని, ప్రజల కోసం పనిచేసే నాయకున్ని, నేను ఈ ప్రాంతానికి చెందిన వాన్ని నేను మాజీ సింగరేణి కార్మికున్ని నా కుటుంబం మొత్తం సింగరేణి కార్మికులే, వీకెండ్ నాయకులుగా కాకుండా 24 గంటలు ఇక్కడే ఉండే నాయకున్ని,ఇక్కడ ఓ కార్పోరేట్ అభ్యర్థి వస్తున్నాడు. వాళ్ళు కార్పోరేట్ వ్యవస్థ నుంచి వచ్చినవారు,, వాళ్ళకు కార్మికులు, వ్యవసాయ రైతుల భాదలు వాల్లకు ఏలా తెలుస్తాయి. పార్ల మెంటు నియోజకవర్గ స్థాయి 4 రిజర్వాయర్ సీట్లు ఉంటే అందులో 3 ఒకే కుటుంబానికేనా.అసలు వీళ్ళు ఈ ప్రాంతం వారు కారు.కాని 70 సంవత్సరాల నుండి వీల్లే ఈ ప్రాంతంలో గెలుస్తూ వస్తున్నారు.కాని ఈ ప్రాంతానికి చెందిన ఏమి లేదు.కాంగ్రెస్ పార్టీ లో జెండా మోసిన అర్హతలు లేరా.. డబ్బుల బలం డిల్లీ లో ఉన్న వారిని ప్రలోభపెట్టి గలవు, నీకు వ్యతిరేకంగా ఉన్న మీ ఎమ్మెల్యే లను కూడా ప్రలోభపెట్ట గలవు. కాని ప్రజలను ఎలా ప్రలోభపెట్టి గలవు.ఇప్పుడు ఎన్నికలు వచ్చాయి కొడుక్కు ఎంపీ కావాలని ఆరాటం తండ్రి కి కుడుకుని చేయాలని ప్రయత్నం.ఇందులో భాగంగా కొప్పుల ఈశ్వర్ అనే నా పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు.ఒక కార్మికుడిగా కార్మిక హక్కుల కోసం, సమస్యల కోసం పోరాడిన వ్యక్తి నేను ఎన్నికల కోసం నన్ను కార్మిక ద్రోహి అని వివేక్ గారు అన్నారు.. అయిన నీకు నీ కొడుక్కి కార్మిక కష్టాల గురించి ఏం తెలుసు, ఇప్పుడు పరిశ్రమలు స్థాపించి యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని అంటున్న మీరు ఈ 70 సంవత్సరాలలో ఎందుకు ఇక్కడ పరిశ్రమలు పెట్టి ఉద్యోగాలు కల్పించాలని ఎందుకు ఆలోచనా రాలేదు. ఇదంతా ఎన్నికల స్టంట్ ప్రజల అన్ని గమనిస్తున్నారు ఇదే అంతర్గాం గ్రామంలో ఉన్న జిన్నింగ్ మిల్ ను మీ తండ్రి వెంకట స్వామి గారు కేంద్ర జౌళి శాఖ మంత్రి గా ఉన్నప్పుడే కదా ఈ మిల్మూతపడింది.అదేవిధంగా ఇక్కడ గెలిచిన వారు చుట్టపు చూపుగా వచ్చిపోయే సంప్రదా యాన్ని చూస్తున్నాము, కాని స్థానికంగా ఉండి ఎప్పటికప్పుడు ప్రజల అందుబాటులో ఉన్న తనకు అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మే డే వేడుకలు

జడ్చర్ల, ,మే 01(వుదయం ప్రతినిధి): దామరగిద్ద మండలంలో బుధవారం కార్మికులు మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కంసాన్ పల్లి గ్రామంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గోపాల్ జండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ. అమెరికాలోని చికాగో నగరంలో కార్మికుల హక్కుల సాధన కొరకు జరిగిన పోరాటానికి గుర్తుగా మే ఒకటిన మే డే నిర్వహిస్తున్నామని చెప్పారు. యజమాన్యాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో ఇదే రోజున కార్మికులు విజయం సాధించారని అన్నారు.

## ఉంద్యాల గ్రామానికి బీటీ రోడ్డు ప్రారంభం

దేవరకద్ర, ,మే 01(వుదయం ప్రతినిధి): చిన్నచింతకుంట మండలం కేంద్రానికి ఉంద్యాల గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణం పనులు బుధవారం ప్రారంభించారు. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేకంగా సమస్యపై దృష్టి సారించి పనులు వేగవంతం చేయించినట్లు ఉంద్యాల గ్రామ ప్రజలు తెలిపారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగ నియామకాల భర్తీ వాయిదా



(గద్వాల మే 01 వుదయం ప్రతినిధి) గద్వాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఖాళీగా ఉన్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగ నియామకాల భర్తీ కొసం అర్హులైన అభ్యర్థుల నుండి డేటా ఎంట్రీ ఆపరేటర్ 11 ఆఫీసు సబార్డి నేట్ 09 ల్యాబ్ అటెండెంట్ 03 థియేటర్ అసిస్టెంట్ 01 మొత్తం 24 పోస్టులకు సంభందించి దరఖాస్తులను స్వీకరించడం జరిగింది దరఖాస్తు చేసుకున్న అర్హుల తొలి జాబితా వివరాల ప్రకారం డేటా ఎంట్రీ ఆపరేటర్ 694 ఆఫీసు సబార్డినేట్ 1533 ల్యాబ్ అటెండెంట్ -204 థియేటర్ అసిస్టెంట్ 04 దరఖాస్తులు స్వీకరించినట్లు సంభందించిన వివరాలు ఇదివరకే విడుదల చేయడం జరిగిందని జిల్లా సెలక్షన్ కమిటీ అధ్యక్షులు జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు ఈనెల 2వ తేదీన నిర్వహించాల్సిన ఎంపిక ప్రక్రియ అనివార్య కారణాలవల్ల ఆలస్యం అవుతున్నందున తుది జాబితా విడుదల లాటరీ ప్రక్రియ నిర్వహించే తేదీని తదుపరి తెలియపరచడం జరుగుతుందని ఆయన తెలియజేశారు జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వివిధ పోస్టుల నిమిత్తం దరఖాస్తులు చేసుకున్న నిరుద్యోగులు ఇట్టి విషయాన్ని గమనించగలరని తెలిపారు

## పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గద్వాల పట్టణంలో ఇంటింటి ప్రచారం

### బండల పద్మావతి



(గద్వాల వేం 01వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలో పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం గద్వాల పట్టణంలో ఉదయం 34వ వార్డ్ చిన్న ఆగ్రహం కుంటవీద్దిలో ఇంటింటికి వెళ్లి బిజెపి ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ కమలం పువ్వు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న బిజెపి గద్వాల మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ బండల పద్మావతి వెంకట్రాములు కౌన్సిలర్ బండల పాండు గద్వాల పట్టణంలో భారతీయ జనతా పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుచూ గద్వాల పట్టణంలో వాడవాడలా ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది గద్వాల పట్టణంలో ఇంటింటికి తిరుగుతూ భరత్ ప్రసాద్ స్టిక్కర్లు ఇంటింటికి అంటిస్తూ కరపత్రాలు ఇంటింటికి ఇచ్చి నరేంద్ర మోడీ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేసినటువంటి సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రజలు ఏ ఏ సంక్షేమ పథకాలు లబ్ధి పొందారో వివరిస్తూ పార్లమెంటు ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి భరత్ ప్రసాద్ కమలం పువ్వు గుర్తుకు అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించవలసిందిగా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలోబీజేపీ బూత్ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ చక్రధర్ కిరణ్ పవన్ రాజారెడ్డి ఆనంద్ సాయి వంశీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆటో యూనియన్ జండాను ఆవిష్కరించి ఆటో కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వేముల వీరేశం





నకిరేకల్ టౌన్ మే 1( వుదయం విలేకరి)మేడే దినోత్సవం సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్ నందు నకిరేకల్ టు సూర్యాపేట ఆటో యూనియన్ కార్మిక విభాగం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మే డే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని చెప్పారు. ఉత్పత్తి, సేవా రంగాలను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధానం ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలను అందుకుంటూ విజయవంతంగా అమలవుతున్నదని వెల్లడించారు. వినూత్న పారిశ్రామిక విధానాల ద్వారా తెలంగాణలో సంపద సృష్టి జరుగుతున్నదని అన్నారు. తద్వారా, దేశాభివృద్ధికి దోహదపడుతున్నదని పేర్కొన్నారు. నిరుద్యోగులు, కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తున్నదని ఆయన తెలిపారు. కార్మికులంతా సంఘటితంగా ఉండి శ్రమశక్తిని ఎలుగెత్తి చాటాలని ఆకాంక్షించారు.

ఆటో యూనియన్ కార్మికులకు. రిక్షా కార్మికులకు ఇడ్లీ బండి కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం . ఈ కార్యక్రమంలో. సిగ శ్రీను.నకిరేకల్ టూ సూర్యాపేట ఆటో యూనియన్:అధ్యక్షుడు పందిరి శంకర్ గౌడ్ కార్యదర్శి పసల బాలు. కొండ వెంకన్న. కారింగులు సైదులు. మరియు ఆటో కార్మికులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలకు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలి వీడియా కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్





మహబూబాబాద్, ,వే 01(వుదయం ప్రతినిధి): రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల మే13 న పార్లమెంట్ ఎన్నికలకు పోలింగ్ జరుగనున్న సందర్భంగా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని అన్నారు.

బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అదనపు ఎన్నికల అధికారులు లోకేష్ కుమార్, సర్ఫరాజ్ అహ్మద్ తో కలిసి రాష్ట్రం లోని జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి సమావేశ మందిరం నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు సహాయ రిటర్నింగ్ అధికారులు లెనిన్ వత్సల్ టొప్పో, ఎం.డేవిడ్ తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి మే13 న నిర్వహించే పార్లమెంట్ ఎన్నికలను నిర్వహించేందుకు తమ పార్లమెంట్ పరిధిలోని ఏర్పాట్లపై ప్రతీ ఒక్క జిల్లా ఎన్నికల అధికారులు వివరాలు తెలియజేశారు. ఇందులో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అనుసరిస్తూ మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్స్ లో నామినేషన్ దాఖలు చేసిన వారిలో అభ్యర్థుల ఫైనలైజేషన్, గుర్తుల కేటాయింపు,ఈవియం బ్యాలెట్ పేపర్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్, పోలింగ్ కేంద్రాలలో సిసి కెమెరాల వెబ్ క్యాస్టింగ్,ఎలక్టరోల్ సమాచారం, ఈవియం ర్యా%శీ%డమైజేషన్, కమిషనింగ్, వులనరబుల్ మ్యాపింగ్, సీ విజిల్ కంప్లైంట్స్, సువిధ దరఖాస్తుల అనుమతులు, ఎన్నికలకు నియమించిన సిబ్బంది వివరాలు,ఎన్నికల సిబ్బందికి శిక్షణా తరగతులు, ఎక్స్పెండించర్ వివరాలు, మీడియా సర్టిఫికేషన్, రూట్ వివరాలు, 12.డి ఓటర్ల తుది జాబితా వంటి వివిధ అంశాలపై వివరించారు.

ఈ వీడియో సమావేశంలో ఎం.సిసి నోడల్ అధికారి నర్మద, ఎక్స్పెండించర్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, స్వీప్ నోడల్ అధికారి జీనుగు మరియన్న, మ్యాన్ పవర్ నోడల్ అధికారి సుబ్బారావు, సంక్షేమ నోడల్ అధికారి నాగవాణి, డి.డబ్ల్యుఓ వరలక్ష్మి, అడిషనల్ డి.ఆర్.డి.ఏ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు పవన్ కుమార్,తదితరులు పాల్గొన్నారు

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని గెలిపిద్దాం : ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి



అలంపూర్ వే 1 (వుదయం ప్రతినిధి)అలంపూర్ చౌరస్తా లో ఏజిఆర్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన మానవపాడు, ఉండవెల్లి మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు తొ పాటు అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు ఆర్.కిషోర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ అబద్ధాలు ప్రచారంతో అధికారంలోకి వచ్చి ప్రజలను నిండా ముంచిందని, ప్రజలకు ఇచ్చిన హామీలు ఏవి నెరవేర్చలేదని రైతు బంధు,రైతు బీమా, రుణమాఫీ,24 గంటల కరెంటు, యూరియా ఇవ్వకుండా కాంగ్రెస్ కరువుకు నిలయమై రైతాంగాన్ని ఆత్మహత్యలపాలు చేసిందని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, తులం బంగారం, ఇంటికి ఇద్దరు ఆడపడుచులకు 2500 , 500 సిలిండర్ ,ఉచిత కరెంటు నిరుద్యోగులకు 4000 ఇస్తామని చెప్పి కాంగ్రెస్ మోసం చేసిందని అన్నారు. నమ్మి కాంగ్రెస్ కు ఓటు వేస్తే ప్రజల్ని నిలువుగా ముంచింది. కంత్రి కాంగ్రెస్కు ఓటు వేస్తే బతుకులు ఆగమైతవి అని అన్నారు. కెసిఆర్ పాలనలో ప్రజలంతా సుఖపడ్డారు. పదేళ్ల పాలనలో కనిపించని కరువు కాంగ్రెస్ వచ్చిన మూడు నెలల్లోనే కరువు కాటకాలకు నిలయమైందని తెలిపారు. తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కారు గుర్తుకు ఓటేసి ఎంపీ గా గెలిపిద్దాం, కరువు కాటకాలను రూపుమాపుదంము అన్నారు. ఈ కార్యక్రమానికి మానవపాడు,ఉండవల్లి మండలాల ముఖ్య నాయకులు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## సిమెంట్ బెంచీలు ఏర్పాటు ఏర్పాటు చేసిన దాతలు బిల్డర్స్ పెద్దపల్లి ప్రకాష్, నెంబర్ నరసింహా



గద్వాల మే 1 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ముందు సిగ్నల్స్ దగ్గర బస్సులు ఆపే స్థలంలో గద్వాల్ నుంచి కర్నూల్, ఐజ, మహబూబ్నగర్, వనపర్తి, కొల్లాపూర్, హైదరాబాద్ కి వెళ్లాలన్న ఈ ప్రదేశం ప్రధాన కూడలి కావడంతో చాలామంది బస్సు ఎక్కేందుకు ఇక్కడికి వస్తుంటారు. ఇక్కడ ఎండలో నిలబడాల్సిన పరిస్థితి కూర్చోవడానికి కూడా ఏమీ లేని పరిస్థితి ఉన్నది దీనిని గమనించిన ఒక్క సీనియర్ రిపోర్టర్ రామాంజనేయులు ప్రయాణికులు కూర్చోవడానికి సిమెంట్ బెంచ్ ఏర్పాటు చేయాలని తమ స్నేహితులతో కోరుకోవడంతో జరిగింది. వెంటనే స్పందించి తమ స్నేహితులు ప్రయాణికులు కూర్చోవడానికి సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు. సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేసిన దాతలు ఆర్.కె బిల్డర్స్ పెద్దపల్లి ప్రకాష్, 3వ వార్డు నెంబర్ నరసింహ సహాయంతో సిమెంట్ బెంచీలు ఏర్పాటుకు సహకరించిన దాతలకు సీనియర్ న్యూస్ రిపోర్టర్ రామాంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ రిపోర్టర్ రామాంజనేయులు మాట్లాడుతూ హాస్పిటల్ ముందు సిగ్నల్స్ దగ్గర ప్రయాణికులకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఈ ప్రాంతంలో ఏదైనా నీడ ఉండేందుకు షెడ్డును ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్మన్ బిఎస్. కేశవ్ స్పందించి అక్కడ సమస్యను గుర్తించి నీడ ఉండేందుకు ఏదైనా ఏర్పాటు చేయాలని సీనియర్ రిపోర్టర్ రామాంజనేయులు పట్టణ ప్రజల తరఫున కోరుకోవడం జరిగింది. ఏదైనా సమస్య సోషల్ మీడియా ద్వారా నా దృష్టికి వస్తే నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ దాతలకు తెలియపరచి దాతల సహకారంతో ఆ సమస్యను పరిష్కరించుకుందామని అన్నారు

## బిజెపి మండల స్థాయి నాయకుల సమావేశం



అలంపూర్ మే 1 (వుదయం ప్రతినిధి)అయిజ మున్సిపాలిటీలోని భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో అయిజ మండల బిజెపి పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలోని యువత, మహిళలు, మేధావులు గమనిస్తున్నారు. దేశా రక్షణని పటిష్టం చేయడం, మహిళలకు రిజర్వేషన్ కల్పించడం, అవినీతి లేని పాలన అందించడం, ముస్లిం మహిళలకు త్రిబుల్ తలాక్ ని తొలగించడం, మహిళలకు కరోనా కష్టకాలంలో 1500 రూపాయలు ఆర్థిక సహాయం అందించటం, మహిళల కోసం టాయిలెట్స్ నిర్మించటం,

రైతులకు ఎరువులను సబ్సిడీ ఇవ్వటం వంటి ఎన్నో పనులు మోదీ నేతృత్వంలో బిజెపి హయాంలో జరిగినవి.పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ గెలిచే పరిస్థితి లేక రిజర్వేషన్ అనే నినాదాన్నీ ఎత్తుకుంది, కాంగ్రెస్ వల్ల దేశం ఎంతో నష్టపోయింది, ఇలాంటి అవకాశవాద కాంగ్రెస్ పార్టీని దేశం నుంచి తరిమికొట్టాలని అన్నారు.ఎస్సీ, ఎస్టీ, బిసి, మరియు మైనారిటీల రిజర్వేషన్లు తొలగిస్తారని, రాజ్యాంగం మార్చేస్తారని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేయటం మరియు ఫేక్ వీడియోలను కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేయడం చాలా దురదృష్టకరం. అలాగే దళితులకు, గిరిజనులకు, మైనార్టీలకు మరియు మహిళలకు రక్షణ లేకుండా పోతుందని కాంగ్రెస్ పార్టీ అనడం చాలా సిగ్గుచేటు. ఇలాంటి అవకాశవాద రాజకీయాలు చేస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీని దేశం నుంచి తరిమి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రి చేసుకొని, మన భారతదేశాన్ని విశ్వగురు స్థానంలో ఉంచుతూ, మూడవ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేసేదానికి మన వంతు బాధ్యతగా ప్రతి ఒక్కరిని కమలం పువ్వు గుర్తుపైన ఓటు వేయించే బాధ్యత మనందరిపైన ఉందన్నారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ స్వామి, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి జి.వెంకటేష్ యాదవ్, జిల్లా చేనేత సెల్ కో-కన్వీనర్ బండ శివన్న, పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ చిన్ని కృష్ణ, బూత్ అధ్యక్షులు కనికే రాజశేఖర్, టీ.నర్సింహులు, యడవల్లి భీమన్న మరియు క్రియాశీలక కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్ పి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ ని గెలిపిద్దాం

### బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి



అలంపూర్ మే 1 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం బింగి దొడ్డి గ్రామంలో జరుగుతున్న కార్నర్ మీటింగ్ కు బుధవారం ముఖ్యఅతిథిగా బిజెపి జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు ఎస్ రామచంద్ర రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ఉచిత బియ్యం పంపిణీ, కరోనా ఫ్రీ వ్యాక్సిన్, సిసి రోడ్లు, టాయిలెట్స్, సబ్సిడీ ఎరువులు, రైతు వేదికలు, ఆయుష్మాన్ భారత్, ఫసల్ బీమా పథకం, గ్రామ పంచాయతీలకు నేరుగా వచ్చే ప్రతి రూపాయి కూడా బడ్జెట్ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. బడ్జెట్ అదేవిధంగా 500 సంవత్సరాల నుండి ఎన్నో కలలు కన్నా రామ మందిరం కూడా నెరవేర్చారు. మోడీజీ కాబట్టి మన ప్రియతమ నేత నరేంద్ర మోడీని మూడవసారి ప్రధాని చేయాలని గ్రామ ప్రజలను కోరడం జరిగింది. మన నాగర్ కర్నూల్ బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ కి మద్దతుగా కమలం పువ్వు పై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అమ్మలక్కలను మరియు అన్నలను గ్రామ ప్రజలను ముఖ్యంగా యువకులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గోపాలకృష్ణ, బీజేవైఎం ఉపాధ్యక్షులు లక్ష్మన్న, వినోద్, విష్ణు, రాముడు, గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## మేడే కార్మికుల జెండాను ఎగురవేసి 327 యూనియన్ నాయకులు



గద్వాల వే 1 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ కార్మిక'' దినోత్సవం సందర్భంగా స్థానిక ఎస్ ఈ. ఆఫీస్ ముందు ఏర్పాటు చేసుకున్న కార్మికుల జెండావిష్కరణ కార్యక్రమంలో 327 యూనియన్ నాయకులు పాల్గొని ఘనంగా అంతర్జాతీయ కార్మిక జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా 327 యూనియన్ నాయకులు మాట్లాడుతూశ్రమ జీవుల కష్టానికి ప్రతిఫలం దక్కిన రోజు అని కార్మికుల ఐక్యమత్యానికి బలం చేకూరిన రోజు అని అన్నారు.కార్మికులకు రోజుకు 8గంటల పని ప్రకటిస్తూ,తగిన వేతనం కార్మికులకు అందిన గొప్ప రోజు,ఇది కార్మికుల విజయం అని అన్నారు. ఈ సందర్భంగా వారు అంతర్జాతీయ కార్మికుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఈ కార్యక్రమం ఉదయ్ కిరణ్, ప్రసాద్, సురేందర్ బాబు, పరమేష్, రాఘవేంద్ర గౌడ్, మదన్ భూపాల్, శేఖర్, నగేష్, వెంకటేష్, శ్రీకాంత్, చెన్నయ్య, షకీల్ రమేష్, పాల్గొన్నారు.


## ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ సమక్షంలో టీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ లో భారీగా చేరిక



అలంపూర్ మే 1 (వుదయం ప్రతినిధి)శాంతినగర్ పట్టణంలో ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ సమక్షంలో బుధవారం ఐజ మండలం మాజీ ఎంపీపీ ప్రకాష్ గౌడ్ ఆయన తొ పాటు 200 మంది టిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన రేవంత్ రెడ్డి పరిపాలన ఐజ మండలం అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ తోటే అవుతుందని తెలిపారు.అయిజ మండలం టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాస్టర్,షేక్షావలి ఆచారి,అయిజ మండల కాంగ్రెస్ నాయకులు దొడ్డప్ప, జయన్న, శంకర్ గౌడ్, మధుబాబు, మద్దిలేటి, మైనర్ బాబు, ఆర్ శ్రీధర్, మేక నాగిరెడ్డి, గిత్తల దేవరాజ్, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగ నియామకాల భర్తీ వాయిదా

### జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



గద్వాల మే 1(వుదయం ప్రతినిధి)ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఖాళీగా ఉన్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగ నియామకాల భర్తీ కొసం అర్హులైన అభ్యర్థుల నుండి డేటా ఎంట్రీ ఆపరేటర్ -11, ఆఫీసు సబార్డి నేట్ - 9, ల్యాబ్ అటెండెంట్ -3, థియేటర్ అసిస్టెంట్ - 1 మొత్తం 24 పోస్టులకు సంభందించి దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. దరఖాస్తు చేసుకున్న అర్హుల తొలి జాబితా వివరాల ప్రకారం డేటా ఎంట్రీ ఆపరేటర్- 694, ఆఫీసు సబార్డినేట్ - 1533, ల్యాబ్ అటెండెంట్ -204, థియేటర్ అసిస్టెంట్ -04 దరఖాస్తులు స్వీకరించినట్లు సంభందించిన వివరాలు ఇదివరకే విడుదల చేయడం జరిగిందని జిల్లా సెలక్షన్ కమిటీ అధ్యక్షులు జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 2వ తేదీన నిర్వహించాల్సిన ఎంపిక ప్రక్రియ అనివార్య కారణాలవల్ల ఆలస్యం అవుతున్నందున, తుది జాబితా విడుదల, లాటరీ ప్రక్రియ నిర్వహించే తేదీని తదుపరి తెలియపరచడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వివిధ పోస్టుల నిమిత్తం దరఖాస్తులు చేసుకున్న నిరుద్యోగులు ఇట్టి విషయాన్ని గమనించగలరని తెలిపారు.

# రాష్ట్రానికి మోడీ ఇచ్చింది గాడిద గుడ్డు.

-పార్లమెంట్ సాక్షిగా మోడీ తెలంగాణ ఏర్పాటును విమర్శించారు...
-దేశంలో రిజర్వేషన్ల రద్దుకు కుట్రలు చేస్తున్నారు....
-గుజరాత్ వాళ్లకు తెలంగాణ పౌరుషం చూపించాలి....
-మెట్రో రైల్ మూసి ప్రక్షాళనకు నిధులు ఇచ్చాకే ఓట్లు అడగండి....
-మీ వెనుక ఎడిసిబిఐటి ఉండొచ్చు...
-నా వెనుక నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలు ఉన్నారు...
-50 లక్షల మంది యువకులున్నారు...
-కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కులగనన...
-కోరుట్ల సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...

కోరుట్ల మే 01 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో బుధవారం జరిగిన జన జాతర సభ నిర్వహించగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డికి మద్దతుగా ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్ర మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్లు హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల త్యాగాలతో కార్మికుల పోరాటాలతో ఏర్పడ్డ ఈ తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి కార్మికులు ఆర్టీసీ కార్మికులు విద్యుత్ కార్మికులు మున్సిపల్ కార్మికులు రిక్షా ఆటో కార్మికులందరికీ ముందుగా మే డే శుభాకాంక్షలు తెలియజేశారు ఆనాడు తెలంగాణ ఉద్యమంలో రాజకీయ పార్టీలు ఒకరకంగా విఫలం చెంది వచ్చిన తెలంగాణ రాష్ట్రం వెనక్కి పోతే ఈ కార్మిక సంఘాలు ఏకతాటిపై సకల జనుల సమ్మె చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారన్నారు తెలంగాణ పౌరుషం గుజరాత్ ఆధిపత్యం మధ్య ఎన్నికలు జరుగుతున్నాయన్నారు రిజర్వేషన్ రద్దుకు భారతీయ జనతా పార్టీ కుట్ర చేస్తుందని విమర్శిస్తే గాంధీభవన్ కు అమీషా ఢిల్లీ పోలీసులను పంపించారు ఢిల్లీ నుంచి బెదిరిస్తే వెదురుతామా చంచల్ గూడ చర్లపల్లి జైలకే వెళ్ళాం పోలీసులతో భయపెట్టి మోడీ అమిత్ షా ఏం చేస్తారు ఈసారి లోక్సభ ఎన్నికల్లో గుజరాత్ నుంచి వచ్చే మోడీ అమిషాలకు తెలంగాణ పౌరుషాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలు చూపించాలన్నారు ఈ పార్లమెంట్ ఎన్నికలు ఆషామాషా ఎన్నికలు కాదని ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేయాలన్నారు స్వతంత్రం వచ్చిన నాటి నుండి 17 సార్లు పార్లమెంట్ ఎన్నికలు జరిగాయని ఇదే 18వ సారి ఎన్నికలు జరుగుతున్నాయని ఇప్పటికీ ఎస్సీలు ఎస్టీలు మైనార్టీలకు ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు రాహుల్ గాంధీ 4500 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన సందర్భంలో ఉద్యోగులు మేధావులు రాహుల్ గాంధీకి ఇప్పటి వరకు దేశంలో కొందరికే ఉద్యోగపరంగా రాజకీయపరంగా అభివృద్ధి చెందాలని కులగణన చేస్తే బాగుంటుందని తెలపడంతో రాహుల్ గాంధీ నిర్ణయం మేరకు పూలకన చేయడం జరుగుతుందని దీంతో ప్రతి ఒక్కరికి అన్ని విధాల లాభం చేకూరుతుందన్నారు నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి తన 43 సంవత్సరాల రాజకీయ జీవితంలో సమితి అధ్యక్షునిగా మంత్రిగా ఎమ్మెల్యేగా ఎమ్మెల్సీగా అనేక పదవులు అనుభవించారని తాను చేపట్టిన పదవికి వన్నెతెచ్చాడని కానీ తాను పదవులతో ఎలాంటి లాబోపేక్ష పొందలేదు అన్నారు ప్రజలకు సేవ చేసే నాయకుడు జీవన్ రెడ్డి అని ప్రతి ఒక్కరు ఓటు వేసి జగిత్యాల కోరుట్ల నియోజకవర్గం నుండి రెండు లక్షల మెజార్టీతో గెలిపించారన్నారు ఐదు సంవత్సరాలుగా ఎంపీ చేసిన ధర్మపురి అరవింద నియోజకవర్గానికి ఏమి చేశాడు తెలియదని పసుపు బోర్డు గాని చక్కెర ఫ్యాక్టరీ గాని తెరిపించలేకపోయాడని రైతులు ఇప్పటికీ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 10 సంవత్సరాల పాలనలో 100 సంవత్సరాలు






తెలంగాణ వెనుకకు పోయిందని కేసీఆర్ ను ఎదిరించిన వ్యక్తిని జైల్లో పెట్టడం కేసులు పెట్టడంతోనే ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు అవకాశం ఇచ్చారని తెలిపారు కేంద్ర ప్రభుత్వంలో అధికారం చేపడతామన్నారు రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేద్దామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు తెలంగాణ పౌరుషం ఎవరికి తలవంచదని త్యాగాలు పోరాటాలతో తెలంగాణ సాధించుకున్న భాజపాకు సవాలు విసురుతున్నారు గుజరాత్ పెత్తనమా తెలంగాణ పౌరుషమా తేల్చుకుందాం.. నిజాం నవాబులను ఎదురొడి అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నాం గతంలో పదేళ్లపాటు కేసీఆర్ నన్ను వేధించారు విజిలెన్స్ ఇతర నిఘాలు పెట్టి జైల్లోకి పంపించారు మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని తాను మాట్లాడితే ఢిల్లీ నుండి గాంధీభవన్ కు ఢిల్లీ పోలీసులను పంపించారని నన్ను అరెస్టు చేయాలని పంపించారన్నారు నేను ఎన్నడూ కేసులకు భయపడలేదు ఢిల్లీ పోలీసులకు భయపడనన్నారు రిజర్వేషన్ రద్దు అంశంపై తాను మాట్లాడినందుకు కేసులు పెట్టాలని వాటికి భయపడేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు మోడీ వెనుక ఈ డి సి బి ఐ టి ఉన్నారని తన వెనుక నాలుగు కోట్ల తెలంగాణ ప్రజానీకం ఉందనీ 50 లక్షల మంది యువకులు ఉన్నారన్నారు ఆబ్ కి బార్ చార్ సో పార్ అనే నినాదాన్ని మోడీ ఎత్తుకోవడంలో పెద్ద కుట్ర దాగి ఉందన్నారు సామాజికంగా ఆర్థికంగా వెనుకబాటు ఉన్న వర్గాలకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్లు వచ్చిందని వాటిని రద్దు చేసేందుకు జరుగుతున్న కుట్రను బహిర్గతం చేసినందుకు ఢిల్లీ పోలీసులను పంపి తనపై కేసులు పెట్టారన్నారు కేంద్ర హోమ్ శాఖ అనే తనపై ఫిర్యాదు చేసిందని చెప్పారు 400 సీట్లు గెలవడం ద్వారా రిజర్వేషన్లు రద్దు చేసి దేశాన్ని అంబానీ ఆదానీలకు అమ్మేసే కుట్ర జరుగుతోందన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కులగనన చేపడతామని రాహుల్ గాంధీ తన పాదయాత్ర సందర్భంగా హామీ ఇచ్చారని తెలంగాణలో కులగణన ప్రక్రియను ప్రారంభించామని తెలిపారు దేశంలో అధికారంలోకి వస్తే పులకనన చేపట్టి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచుతామన్నారు తాను తెలంగాణలో మాట్లాడితే ఇక్కడ కేసులు పెట్టకుండా ఢిల్లీలో ఎందుకు పెట్టారని ప్రశ్నించారు నిజామాబాద్ లో అరవింద్ కరీంనగర్లో బండి సంజయ్ సికింద్రాబాద్లో కిషన్ రెడ్డి ఎంపీలుగా ఉన్నారు కదా వాళ్ళు తనపై ఎందుకు ఫిర్యాదు చేయలేదన్నారు మోదీని వయసులో పెద్దవాడిగా మొదటిసారి ముఖ్యమంత్రి అయిన తాను గౌరవిస్తానని ఎదురుగా కనిపిస్తే నమస్కారం కూడా చేస్తానని చెప్పారు ఏడు విమానాలు వేసుకొని మెదక్ జిల్లాకు వచ్చి తనను తిట్టిపోతారా... అని ప్రశ్నించారు కాంగ్రెస్ ముక్తి భారత్ అని ప్రధానమంత్రి మాట్లాడుతున్నారని అంటే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రిజర్వేషన్లు రద్దు చేస్తారా... కాంగ్రెస్ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని రద్దు చేస్తారా.. అని ప్రశ్నించారు బిజెపి ప్రభుత్వం తెలంగాణకు ఏమీ ఇవ్వలేదని గాడిద గుడ్డే ఇచ్చిందని రేవంత్ రెడ్డి అన్నారు నిజాం నవాబులకు పట్టణగతే పడుతుందన్నారు చాకలి ఐలమ్మ దొడ్డి కొమురయ్యలు ఏరిన ప్రాంతం ఇది అని అలాంటి వీరత్వం పుచ్చుకున్న గడ్డపై మీ ఆటలు సాగర్ అన్నారు జీవన్ రెడ్డి టికెట్ విషయంలో సోనియాగాంధీ జగిత్యాల కోరుట్లలో ఒక వాతావరణం మిగిలిన ఐదు వాతావరణం ఉంటుందన్నారు శివ రెడ్డిని గెలిపించి ఢిల్లీకి పంపిస్తానని మాట ఇవ్వడం జరిగింది అన్నారు గత అసెంబ్లీ ఎన్నికల్లో తాను గెలిస్తే అత్యంత కీలకమైన మంత్రిగా ఉంటాడని భావించ దురదృష్టవశాత్తు ఓడిపోవడం జరిగిందని ప్రస్తుతం జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో జీవన్ రెడ్డిని ఎంపీగా గెలిపిస్తే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడితే కేంద్ర వ్యవసాయ మంత్రిగా జీవన్ రెడ్డికి అవకాశం వస్తుందని కావున ఆయన గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు ఇచ్చిన హామీ లను నెరవేర్చి హామీ నాది అని అన్నారు జీవన్ రెడ్డి గెలుపు లక్ష మెజార్టీ ఇచ్చే మాట మీది అని అన్నారు నిజామాబాద్ లో ఉన్న గుండు ఐదు రోజుల్లో పసుపు బోర్డు తెస్తారని రాసి ఇచ్చి ఐదు సంవత్సరాలైనా తీసుకురాలేదన్నారు ఎంపీగా కవితకు అవకాశమిస్తే సుగర్ ఫ్యాక్టరీని మూసివేశారని అరవిందుకు చాన్స్ ఇస్తే హామీలు నెరవేర్చలేదని తాను పులివెందులకు దీటుగా జగిత్యాలను అభివృద్ధి చేశానని ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు ఈ సభలో మంత్రులు శ్రీధర్ బాబు పొన్న ప్రభాకర్ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నిజామాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భూపతి రెడ్డి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే ఈరవత్తిని అనిల్ బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సునీల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సునీల్ రెడ్డి ఆకుల లలిత చేన్నమనేని శ్రీనివాస్ రావు కొమిరెడ్డి కరంచంద్ కొమిరెడ్డి లింగారెడ్డి జంగిలి వెంకటి శ్రీనివాస్ రెడ్డి కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి వాకిటి సత్యం రెడ్డి సిపిఐ నాయకులు చాడ వెంకటరెడ్డి కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ వివిధ గ్రామాల ఎంపిటిసిలు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలో ఓబీసీలకు చేసిందేమీ లేదు.

-ఓబీసీల ఓట్లు అడిగే హక్కు బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు లేదు...
-ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్...
-గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో బీసీ కార్పొరేషన్కు ఎలాంటి నిధులు కేటాయించలేదు...
-భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగస్ శ్రావణి

కోరుట్ల ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కటకం సంగయ్య ఫంక్షన్ హాల్ లో భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ ఓబిసి సామాజిక సమ్మేళనం నిర్వహించారు బీసీలను ఓట్లు అడిగే హక్కు బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు లేదని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్ అన్నారు ఈ సందర్భంగా నందనం దివాకర్ మాట్లాడుతూ గత 70 సంవత్సరాల కాలంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ చేయలేని విధంగా భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో ఒక ఓబీసీ ప్రధానమంత్రిని చేసిందన్నారు బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఓబీసీలకు చేసిందేమీ లేదన్నారు గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రిగా చేస్తామని నరేంద్ర మోడీ ప్రకటించారు అన్న విషయాన్ని గుర్తు చేశారు దేశ జనాభాలో 55 శాతం ఉన్న బీసీలు 70 సంవత్సరాల కాలంలో ఉమ్మడి రాష్ట్రంలో ఒక్క బీసీ కూడా ముఖ్యమంత్రి ఎందుకు కాలేదని ప్రశ్నించారు ఏకతాటిపైకి వచ్చి సంఘటితం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత పార్లమెంటులో చట్టం వేసి బీసీ కమిషన్ ఏర్పాటు చేసిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకి దక్కుతుందన్నారు బీసీల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం సుమారు 17 రకాల కుల వృత్తుల వారికి విశ్వకర్మ యోజన పథకం ద్వారా శిక్షణ అందించి సుమారు మూడు లక్షల వరకు అందిస్తున్నారని తెలిపారు ప్రతి ఒక్క





కార్యకర్త తన వంతు బాధ్యతగా కనీసం 10 ఓట్లు వేయించాలని కోరారు ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డైనమిక్ లీడర్ ధర్మపురి అరవింద్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు కేంద్ర ప్రభుత్వం ఓబిసిలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు తెలంగాణలో ఫైర్ బ్రాండ్ ధర్మపురి అరవింద్ ను ఎంపీగా గెలిపించి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు బిజెపి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు అనంతరం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగస్ శ్రావణి మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు ఓబీసీలకు చేసిందేమీ లేదన్నారు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో బీసీ కార్పొరేషన్లకు ఎలాంటి నిధులు కేటాయించకుండా బీసీ సబ్ ప్లాన్ అమలు పరచకుండా బీసీలను మోసం చేసిందని ఆరోపించారు దేశ జనాభాలో 50% పైగా ఉన్న బీసీలు ఎందుకు హక్కులు సాధించుకోవడంలేదని ప్రశ్నించారు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధికంగా బీసీలకు స్థానం కల్పించిన ఘనత బిజెపి పార్టీకి దక్కుతుందన్నారు ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలందరూ సంఘటితమై సత్తా చాటాలని కోరారు బీసీలు ఆర్థికంగా నిలదొక్కు కోవాలని ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రత్యేక పథకాలను అమలు చేస్తుందన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి పీఎం విశ్వకర్మ యోజన పథకం ద్వారా దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని సూచించారు బీసీ బిడ్డ అయినటువంటి ధర్మపురి అరవింద్ ను ఆశీర్వదించి మరొక్కసారి ఎంపీగా అవకాశం ఇవ్వాలని కోరారు అన్ని రకాల రిజర్వేషన్లు రద్దు చేస్తామని బీజేపీ అగ్రనేత అమీషా ప్రకటించినట్లుగా కాంగ్రెస్ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని బిజెపి నాయకులు తిప్పి కొట్టాలన్నారు ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్ బిజెపి జిల్లా అధ్యక్షులు మొరపల్లి సత్యనారాయణ రావు ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి బిజెపి రాష్ట్ర అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ నాయకులు సంకు సుధాకర్ ఓబీసీ మోర్చా రాష్ట్ర మహిళా నాయకురాలు నీలి గాయత్రి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ మాడవేణి నరేష్ బిజెపి పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, జిల్లా నాయకులు ఇందూరి తిరుమల వాసు నాయకులు కస్తూరి లక్ష్మీనారాయణ తోట లింగారెడ్డి తుకారాం గౌడ్ భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎం వైస్ ఎంపీపీ మాజీ సర్పంచ్.

-పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

కోరుట్ల మే 01 (వుదయం ప్రతినిధి) మేడిపల్లి మండల పరిషత్ ఉపాధ్యక్షులు దొంతి శ్రీనివాస్ దేశాయిపేట మాజీ సర్పంచ్ దొంతి వనిత సుమారు 50 మంది తన అనుచరులతో బుధవారం ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి ఆది శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఇచ్చిన గ్యారెంటీలను అమలుపరుస్తూ






ప్రజలకు మరింత చేరవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు విజయానికి కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో భీమవరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రక్త దానం ప్రాణదానం... కోరుట్ల సేవాదల్..



కోరుట్ల మే 01 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధునికి ఆపరేషన్ నిమిత్తం బి పాజిటివ్ రక్తం అవసరం అవ్వగా కోరుట్ల సేవాదల్ అధ్యక్షులు పుప్పాల నాగరాజు ద్వారా విషయం తెలుసుకున్న చింతకింది సాయి కిరణ్ (న్యాయవాది)తన రక్తాన్ని దానం చేయడం జరిగింది ఇప్పటికీ సాయి కిరణ్ 7వసారి తన రక్తాన్ని దానం చేశారు ఈ సందర్భంగా రక్తదానం చేసిన సాయి కిరణ్ ని వైద్యులు ఆసుపత్రి సిబ్బంది రోగి బంధువులు తదితరులు అభినందించారు

# మునిపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురు దెబ్బ

అందోల్ ,సంగారెడ్డి జిల్లా ,మే 01(వుదయం ప్రతినిధి): మునిపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురు దెబ్బ అని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన మునిపల్లి మండల తాజా మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, మంత్రి దామోదర్ రాజనర్సింహ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన 600 మంది మండల ముఖ్య నాయకులు. కాంగ్రెస్ పార్టీలో చేరిన తాజా మాజీ ఎంపీపీ ఈశ్వరమ్మ బాబు పటేల్, పార్టీ మండల అధ్యక్షులు వడ్ల విజయకుమార్ లు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా. అదే బాటలో మండల ముఖ్య నాయకులు, తాజా మాజీ సర్పంచులు నారాయణ, వీరన్న పటేల్ గార్ల తో పాటు వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచ్ లు , ఎంపీటీసీలు, ఏఎంసీ మాజీ డైరెక్టర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ వార్డు మాజీ సభ్యులు, సీనియర్ పార్టీ నాయకులురాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ నియోజక వర్గ అభివృద్ధికి చేస్తున్న కృషికి అకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో తాజా మాజీ ఎంపీపీ ఈశ్వరమ్మ శివచంద్ర కుమార్ పాటిల్ (బాబు పాటిల్) గారితో పాటు పెద్దలోని గ్రామంలోని %దీ=వా% పార్టీ మునిపల్లి మండల అధ్యక్షులు వడ్ల విజయకుమార్, మాజీ సర్పంచులు అశోక్, బస్వరాజ్ గార్లతోపాటు %దీ=వా% పార్టీ ముఖ్య కార్యకర్తలు సుమారు 100 మంది, కల్లపల్లె , బేలూరు గ్రామాల మాజీ సర్పంచ్ లు శ్యామ్ రావు, నాగేష్, ప్రకాష్ గార్ల తో పాటు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వీరేశం,







వార్డు సభ్యులు రాములు, సుమారు 70 మంది ముఖ్య కార్యకర్తలు మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చిలేపల్లె తాజా మాజీ సర్పంచ్, మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వీరన్న పాటిల్ , గ్రామ వార్డ్ మాజీ సభ్యుల తో పాటు సుమారు 60 మంది బీ ఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు రాజీనామా చేసి మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మక్త కేసారం మాజీ సర్పంచ్ మల్లేష్ , మాజీ వార్డు సభ్యులు, గ్రామ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు సుమారు 50 మంది మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గార్లపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ నాగేందర్ పాటిల్, గ్రామంలోని టిఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 50 మంది ముఖ్య కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీలో మంత్రి సమీక్షంగా చేరారు. మండలం లోని తక్కడ్ పల్లి గ్రామంలోని మాజీ సర్పంచ్ చంద్రయ్య , పార్టీ గ్రామ అధ్యక్షులు సత్తయ్య గారితో పాటు సుమారు 50 మంది ముఖ్య కార్యకర్తలు మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.మండలం లోని అంబేద్కర్ సంఘం ప్రతినిధులు కార్యకర్తలు సుమారు 50 మందికి పైన మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అల్లాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్, మండల సీనియర్ నాయకులు నారాయణ, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ నాగలక్ష్మి , గ్రామ వార్డు మాజీ సభ్యులు లతో పాటు సుమారు 80 మంది ముఖ్య కార్యకర్తలు బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండలంలోని చిన్న చల్మెడ గ్రామం మాజీ సర్పంచ్ విజయభాస్కర్, మాజీ ఎంపీటీసీ వీరన్న లతో పాటు సుమారు 30 మంది కార్యకర్తలు బి ఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో మంత్రి సమక్షంలో చేరారు.

మునిపల్లి మండల కేంద్రంలోని గ్రామ ఉపసర్పంచ్, మండల మైనారిటీ నాయకులు సలావుద్దీన్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ గరీబుద్దిన్, వార్డ్ మెంబర్ లు సిద్దయ్య స్వామి గార్లతోపాటు ముఖ్య నాయకులు సుమారు 50 మంది బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మంత్రి దామోదర్ రాజనర్సింహ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.మునిపల్లి మండలం లోని తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల నుండి వచ్చిన తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీ లు, ఏఎంసీ మాజీ డైరెక్టర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు మెంబర్లు, మండల, వివిధ గ్రామాలకు చెందిన సుమారు 600 మంది ముఖ్య కార్యకర్తలు రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్షంలో సంగారెడ్డి లోని వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## జ్యూస్ తాగిన కొద్ది సేపటికే తీవ్ర అస్వస్థత...



మెదక్, ( 2024 మే 01 వుదయం ప్రతినిధి ) : మెదక్ జిల్లా రామాయంపేటలో పండ్ల జ్యూస్ తాగిన ముగ్గురు అస్వస్థకు గురయ్యారు. స్థానిక బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ఓ జ్యూస్ స్టాల్లో మధ్యాహ్నం పట్టణానికి చెందిన ముగ్గురు వ్యక్తులు వాటర్ మిలన్ జ్యూస్ తాగగా ఒక్కసారిగా వారు వాంతులు విరోచనాలతో అస్వస్థకు గురయ్యారు. వెంటనే సమాచారం అందుకున్న వారి బంధువులు ఆసుపత్రికి తరలించగా ఒకరి పరిస్థితి విషమంగా ఉందని హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదుతో పోలీసులు విచారణ చేపట్టారు... పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక



ఖానాపూర్,వే 1(వుదయం విలేకరి) ఖానాపూర్ నియోజకవర్గం,జన్నారం మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో దేవునిగూడ గ్రామ బీజేపీ పార్టీ ఇంచార్జ్ సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి,కళ్లెం తిరుపతిరెడ్డి,లోత్రొరే తాజా మాజీ సర్పంచ్ నర్సింగరావు.టిజీ పల్లె గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ కుదురు వెంకన్న 50 మంది తో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్,మేకల మాణిక్యం,పార్టీ సీనియర్ నాయకులు మిక్కిలినేని రాజశేఖర్,సయ్యద్ ఇసాక్,మచ్చ శంకరయ్య,గుర్రం మోహన్ రెడ్డి,ముత్యం రాజన్న, టేకుమట్ల పంకజ,మున్ను,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాదం రాకేష్,గొర్రె మహేష్ యాదవ్,షాకీర్ అలీ, రాహుల్ యాదవ్,అబ్దుల్ ముజ్జు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా మేడే వేడుకలు



జన్నారం,మే 1(వుదయం విలేకరి) మండల కేంద్రంలో మేడే వేడుకలను హమాలి సంఘ నాయకులు ఘనంగా నిర్వహించారు.బుధవారం రోజున అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం మే డే పురస్కరించుకొని మండల కేంద్రంలోని హమాలి అడ్డ వద్ద ఆ సంఘ నాయకుల ఆధ్వర్యంలో మే డే జెండాను సంఘ అధ్యక్షుడు మేకల సత్యం ఎగరవేశారు.అనంతరం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు బోయిని సత్యం, అరవింద్ హమాలీ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ముధోల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ



ముధోల్, మే1(వుదయం ప్రతినిధి)వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం జిల్లా ఎస్పీ జానకి షర్మిల మండల కేంద్రంలోని సర్కిల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. సందర్శనలో భాగంగా భైంసా ఏఎస్పీ కాంతి లాల్ పాటిల్ తో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో పోలీసుల పాత్ర ముఖ్యమైందన్నారు. ఎలాంటి లోటుపాట్లు కాకుండా పూర్తి భద్రతతో స్వేచ్ఛా వాతావరణంలో ఎన్నికలు జరిగేలా తాము ప్రణాళికతో ముందుకెళ్తున్నామని పేర్కొన్నారు. కోడ్ అమలులో వచ్చిన నాటి నుండి పోలీసులు ప్రతి చెక్ పోస్టు వద్ద నిత్యం గస్తీ చేపడుతూ ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నారు. తనిఖీలో భాగంగా ఇప్పటివరకు 2 కోట్ల రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పోలీసులు 24 గంటల పాటు ప్రజలకు సేవలందించడానికి సిద్దంగా ఉన్నారన్నారు. నేర నియంత్రణకు ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముధోల్ సిఐ గుమ్మడి మల్లేష్, భైంసా టౌన్ సిఐ రాజారెడ్డి, స్థానిక ఎస్సై సాయికిరణ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుండి పెద్దమ్మ పండుగ జాతర





కొండపాక/వుదయం: మండలంలోని దుద్దెడ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ దేవాలయ పంచమ వార్షికోత్సవ ఉత్సవాలను నేటి నుండి నాలుగో తారీఖు వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ముదిరాజ్ సంఘం సభ్యులు తెలిపారు.నేడు ఉదయం 9 గంటల నుండి గణపతి పూజ స్వస్తి పుణ్యావాచనం, అఖండ దీపారాధన ,అంకురరోపానం, రుద్విఘర్ణం, ప్రధాన కలశ స్థాపన ,నవగ్రహ సర్వతాభ్రత, మండల స్థాపన,హారతి మంత్రపుష్పం తో ప్రారంభమై సాయంత్రం నాలుగు గంటల నుండి పోచమ్మకు బోనాలు సమర్పిస్తారు.3వ తారీఖు శుక్రవారం ఉదయం 9 గంటల నుండి కుండా సంస్కారం,అగ్ని ప్రతిష్ట, గణేశాది ఆవాహిత దేవత మూలమంత్ర హవనం, మండల స్థాపన, హారతి మంత్రపుష్పం మెదలుకొని,సాయంత్రం ఆరు గంటలకు మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ,రాత్రి ఎనిమిది గంటలకు కాకి పడగల వారిచే ఒగ్గు కథ ఉంటుంది. ఉత్సవాలలో చివరి రోజు అయిన 4 తారీఖు శనివారం రోజున ఉదయం 9 గంటల నుండి ఆవాహిత మంటప దేవత పూజ, మూలమంత్ర భవనం పూర్ణాహుతితో ప్రారంభమై 11గంటలకు శ్రీ పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహొత్సవం వైభవంగా కన్నుల పండుగగా నిర్వహిస్తారు.అనంతరం ఓడీ బియ్యం, తీర్థ ప్రసాద వితరణ,అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు.అలాగే సాయంత్రం 5 గంటల నుండి డప్పు చప్పులు,డోల్ వాయిద్యాలు మధ్య బోనాలు పెద్దమ్మకి సమర్పిస్తారు.రాత్రి 8 గంటలకు కాకి పడిగెల వారిచే పెద్దమ్మ ఒగ్గు కథతో ముగుస్తుందని, వైదిక నిర్వహణ పురోహితులు గొల్లపల్లి రఘురామ శర్మ,కోట శ్రీనివాస్ శర్మ లతో ఉంటుందని ముదిరాజ్ సంఘం సభ్యులు తెలిపారు.

## ఎండ తీవ్రత పట్ల జాగ్రత్తలు పాటించాలి

ముధోల్ మండల గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ దుర్గాప్రసాద్






ముధోల్, మే1 (వుదయం ప్రతినిధి)రోజు రోజుకు ఎండ తీవ్రత పెరుగుతోంది. ఎండ తీవ్రత పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని ముధోల్ మండల గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎండ దాదాపు 42 డిగ్రీలకు చేరిందని పేర్కొన్నారు. ఇంత వేడీతో వడ దెబ్బలు వచ్చే అవకాశాలు చాలా ఉంటాయని తెలిపారు. వడదెబ్బకు గురి కావడం కంటే అది రాకుండా జాగ్రత్తలు పాటించడం ఉత్తమమని వెల్లడించారు.ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే బయట వెళ్లే పనులు పెట్టుకోవాలని సూచించారు. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం పూట బయటకు వెళ్ళకూడదన్నారు.బయట తిరిగే వారు తల , చెవులు, ముక్కు కు వేడి గాలి తగలకుండా నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ముఖ్యంగా నీరు అధికంగా తాగాలని తెలిపారు. బయట నుండి ఎండలో రాగానే అతి చల్లని నీరు కూడా తాగొద్దని కాసేపు విశ్రాంతి తీసుకుని అవకాశం ఉంటే నీటితో తలపై నుండి స్నానం చేసి తరువాత మంచి నీరు తాగడం మంచిదని వివరించారు. ఎండాకాలంలో పెళ్లి వేడుకలు ఉండడం వాటిలో ఇచ్చే భోజనాల్లో అధిక నూనె వంటలు తాత్కాలికంగా మాత్రమే తిని పెరుగు, మజ్జిగ వంటి చల్లటి పదార్థాలను తీసుకోవాలని తెలిపారు. చిన్న పిల్లలను వారి పోషకులు ఎంత జాగ్రత్తగా ఉంచుకుంటే అంత మంచిదన్నారు.

## దేశ ఆర్థిక వ్యవస్థను భుజాలపై మోసేవారే కార్మికులు

జయశంకర్ భూపాలపల్లి మే 1(వుదయం ప్రతినిధి) నిర్దిష్టమైన పనిగంటలు అనేవి ఏమి లేకుండా రాత్రనక, పగలనక, వాన, ఎండా మరియు చలి అనే తేడాలు లేకుండా నిరంతరం దేశం యొక్క ఆర్థిక వ్యవస్థను భుజాలపై మోసేవారే కార్మికులు అని డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం జంగేడు గ్రామంలో మే డే ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా కార్మికులను ఉద్దేశించి మాట్లాడిన డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ కార్మిక చట్టాల యొక్క ఫలాలను ప్రతి ఒక్కరికి అందేలాగా చూడాలన్నారు.జిల్లాలో ఉన్నటువంటి కార్మికులకు ఎటువంటి న్యాయ సహాయం కావాలన్నా కూడా న్యాయసేవాధికార సంస్థ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు కొండముచ్చుల రఘు, జంగా కృష్ణమూర్తి, పొక్కూరి రమేష్, కొత్తపెల్లి కుమార్, జంగం కుమార్, గూడెపు కార్తీక్, నిమ్మల శంకర్, గూడెపు రాజయ్య, మోర్పురి ఓదెలు, గూడెపు శివరాజ్, తులాల శ్రీనివాస్, దుర్గం కృష్ణస్వామి, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మే డేస్ఫూర్తితో హక్కుల కోసం ఉద్యమిస్తాం.

ప్రపంచ కార్మికులారా ఏకంకండి.

సిపిఎం మండల కమిటీ సభ్యులు పరికి మధుకర్.



చెన్నరావుపెట.,మే 01(వుదయం ప్రతినిధి): మే డే స్ఫూర్తితో హక్కుల కోసం ఉద్యమిస్తామని ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని సిపిఎం చెన్నారావుపేట మండలం కమిటీ సభ్యులు పరికి మధుకర్ కార్మికులకు పిలుపునిచ్చారు. లివరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో సిపిఎం,సిఐటియు,వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పరికి మధుకర్ మాట్లాడుతూ చికాగో నగరంలో పారిశ్రామికవేత్తుల దోపిడిని నిరసిస్తూ పని గంటలు తగ్గించాలని చేసిన పోరాటంలో అనేకమంది కార్మికులు అమరులయ్యారని పని గంటలు తగ్గించుకోవడంలో ఆ పోరాటం మరవలేదని వారిని వారి పోరాట స్ఫూర్తితో కార్మిక హక్కుల కోసం మరింత ముందుకు సాగాలని వారు సూచించారు, ఈ కార్యక్రమంలో నాయకులు పోగుల అశోక్,ఎండి యాకూబ్, గర్నపెల్లి రాజు,మహంకాళి, సాంబయ్య,పులి సాంబయ్య, కుక్కల రాజు,గుళ్ళపల్లి స్వామి, ఏం డి భాష్మియా,కొయ్యడి రమేష్,గునిగంటి రమేష్, అనిల్, నవీన్ల బాబు,పులి రవీందర్,సౌరపు సరోజన, మరియు గ్రామపంచాయతీ కార్మికులు,ఉపాధి హామీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోనికి భారీగా వలసలు

## పార్టీలోకి ఆహ్వానించిన ఝాన్సీరెడ్డి



రాయపర్తివే1 (వుదయం ప్రతినిధి): మండలంలోని పొత్తిరెడ్డిపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోనీ వెంకట్రాం తండా, పెద్దతండా (కే ) తండాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోనికి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి సమక్షంలో భారీగా చేరారు పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు కొత్త పాత తేడాలేకుండా ప్రతి కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకుంటూ సముచిత స్థానం కల్పిస్తామన్నారు అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి కడియం కావ్య ను లక్ష మెజార్టీ తో గెలిపించారు కోరారు .ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హామ్య నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి పాలకుర్తి సోమనాథ దేవస్థాన చైర్మన్ కృష్ణమాచార్యులు,మండల నాయకులు ఉల్లెంగాల నర్సయ్య, ఈ రెడ్డి నర్సింహ రెడ్డి, రెంటాలగోవర్ధన్ రెడ్డి, ఎస్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మందపురి మహేందర్ , చిర్ర మల్లయ్య,యూత్ నాయకులు, గ్రామ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.